ఉగ్రదాడిపై సోకాల్డ్ సెక్యులరిస్టులు మాట్లాడరేం





# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd


రైతు శ్రేయస్సు కోసమే భూ భారతి చట్టం





Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 117 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శుక్రవారం 25 ఏప్రిల్ 2025


# ఉగ్రవాదంపై పోరులో ప్రభుత్వానికి మద్దతు




☛ప్రధాన ప్రతిపక్ష ఎంపి రాహుల్ గాంధీ ☛భద్రతా, నిఘా వైఫల్యాలు నిజమే ☛పహల్గామ్ దాడిపై అమిత్ షా అంగీకారం ☛కీలకమైన అఖిలపక్ష షమావేశం ఏర్పాటు ☛భేటీకి ప్రధాని రాకపోవడంపై విపక్షం నిరసన ☛ఘటన వివరాలపై ఐబి చీఫ్ వీడియో వివరణ ☛నేడు అనంత్ నాగ్‌లో రాహుల్ గాంధీ పర్యటన

**న్యూఢిల్లీ,24(పిసిడబ్ల్యూ న్యూస్):**పహల్గామ్ ఉగ్రదాడులు జరగడానికి భద్రతా వైఫల్యాలే ప్రధాన కారణం అని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అంగీకరించారు. దాడుల విషయంలో భద్రతా బలగాలు నిర్లిప్తత , ఇంటలిజెన్స వర్గాల పర్యవేక్షణా లోపాలు ఉన్నాయనే వాదనల నేపథ్యంలోనే గురువారం ఇకకడ అఖిలపక్ష భేటీ జరిగింది. కేంద్ర ప్రభుత్వం తక్షణం స్పందించి టెర్రర్ క్యాంప్‌లను ఏరివేయాలని సమావేశంలో పార్టీలకు అతీతంగా నేతలు అంతా పిలుపు నిచ్చారు. నిర్ణయా త్మక చర్యలు తప్పనిసరి, ఉదాసీనత పనికిరాదని వివరించారు. ప్రస్తుత పరిస్థితిని సమీక్షించు కునేందుకు, తదుపరి చర్యల ఖరారుకు అఖిల పక్ష సమావేశాన్నిరహస్యంగా నిర్వహించారు. లోపాలు జరిగినందునే ఇప్పుడు మనం అంతా కలిసి కూర్చుని పరిస్థితిని సమీక్షించుకుంటున్నామని , అంతా సవ్యంగా ఉంటే ఇక ఇటువంటి భేటీల అవసరం ఏముంటుందని విపక్షాలపై ఆయన సున్నితంగా విమర్శలకు దిగారు.ఎంత జాగ్రత్తగా వ్యవహరించినా ఎప్పుడో ఒక్కసారి , ఏదో ఓ చోట అవాంఛనీయ ఘటనలు జరుగుతాయి. పహల్గామ్ తరహా దాడికి తావుండదని భావిస్తూ వచ్చి ఉంటామని, అదును చూసుకుని ఉగ్రవాదులు రెచ్చిపోయ్యారని ఆయన తెలిపారు. ప్రభుత్వ వివరణ తరువాత ప్రతిపక్షాలు ప్రభుత్వానికి తామంతా తోడుగా

వివరాలు 2లో

# ఉగ్రవాదులు ఎక్కడ నక్కినా వెతికి శిక్షిస్తాం

- వారికి మద్దతు ఇస్తున్న వారిని సైతం వదలబోం
- కలలో కూడా ఊహించని విధంగా శిక్ష వేస్తాం
- వారు భారీ మూల్యం చెల్లించుకోవాల్సిందే
- బీహార్ పర్యటనలో ప్రధాని మోడీ ఘాటు హెచ్చరిక



**పట్నా,24(పిసిడబ్ల్యూ న్యూస్):** ఉగ్రవాది ఎక్కడ నక్కినా సరే వెతికి మరీ శిక్షిస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పునరుద్ఘాటించారు. ఉగ్రవాదులకు, వారికి మద్దతిస్తున్న వారికి కలలో కూడా ఊహించని విధంగా కఠిన శిక్ష విధిస్తామన్నారు. ఇది భారతీయ ఆత్మపై జరిగిన దాడి అని ప్రధాని అభివర్ణించారు. ఇందుకు వారు భారీ మూల్యం

వివరాలు 2లో

# పదేళ్ల బిఆర్ఎస్ పాలన స్వర్ణయుగం

☛గ్రామస్వరాజ్యం కోసం గాంధీ కలలను నిజం చేసాం


☛ఉద్యమ కలను సాకారం చేసిన కెసిఆర్

☛ఎక్స్‌లో పోస్ట్ చేసిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



**హైదరాబాద్,24(పిసిడబ్ల్యూ న్యూస్):** తన పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేసీఆర్ ఉద్యమ నినాదాలను నిజం చేశారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గ్రామస్వరాజ్యం కోసం జాతిపిత మహాత్మాగాంధీ కన్న కలలను కూడా సాకారం చేశారని చెప్పారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా కేటీఆర్.. బీఆర్ఎస్ హయాంలో జరిగిన పల్లె ప్రగతిని గుర్తుచేస్తూ తన ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. ఆ పోస్టులో కేటీఆర్.. 'పదేళ్ల పాలనలో ఉద్యమ నినాదాలను నిజం చేయడమేగాక గ్రామస్వరాజ్యం కోసం జాతిపిత మహాత్ముడు కన్న కలలను కూడా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సాకారం చేశారు. ఇవాళ జాతీయ

వివరాలు 2లో



# ములుగు కర్రెగుట్టల్లో ఎన్‌కౌంటర్

- ఐదుగురు మావోయిస్టుల మృతి

**ములుగు,24(పిసిడబ్ల్యూ న్యూస్):**ములుగు జిల్లాలోని తెలంగాణ– ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భీమారంపాడు సమీపంలోని అటవీప్రాంతంలో భద్రతా బలగాలతో జరిగిన భీకర పోరు ఐదుగురు మావోయిస్టులు మరణించారు. మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు హిడ్మాతో పాటు దాదాపు 2500 మంది మావోయిస్టులు భీమారంపాడు సమీపంలోని కర్రగుట్టలో

వివరాలు 2లో



# నేటి నుంచి భారత్ సమ్మిట్

ఘనంగా నిర్వహిస్తామన్న భట్టి

# ఉగ్రదాడి నేపథ్యంలో పాక్ హైకమిషన్‌లో సంబరాలు



**న్యూఢిల్లీ,24(పిసిడబ్ల్యూ న్యూస్):** ఏప్రిల్ 22వ తేదీన పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి ప్రతీ భారతీయుడి మనస్సును కలచివేసింది. ఈ దాడిని ఖండిస్తూ.. దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ దాడికి దేశమంత కన్నీటిపర్యంతమవుతుంటే.. ఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ అధికారులు సంబురాలు చేసుకున్నట్లు

వివరాలు 2లో

# ఎగిసెర బలే ఎగిసెర సారే రావాలంటూ.. ఓరుగల్లు పిలిచెర" పాటను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ కవిత

- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాకేష్ రెడ్డి నేతృత్వంలో రూపొందించిన పాట

**హనుమకొండ, ఏప్రిల్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్ రజతోత్సవ సభ సందర్భంగా ఏనుగుల రాకేష్ రెడ్డి రూపొంచించిన "ఎగిసెర బలే ఎగిసెర సారే రావాలంటూ ఓరుగల్లు పిలిచెర" అనే పాటను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాకేష్ రెడ్డి నేతృత్వంలో రూపొందించగా.., రిటైర్డ్ ఎమ్మార్వో మహమ్మద్ సిరాజుద్దీన్ రచించిన పాటను, జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, పద్మ గడ్డం సమ్మయ్య పాల్గొని పాటను ఆవిష్కరించారు. వారితో పాటు ప్రముఖ రచయిత, గాయకులు మానుకోట ప్రసాద్, జాగృతి రాష్ట్ర నాయకులు దాస్యం విజయ్ భాస్కర్, రజినీసాయిచంద్ లు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. తెలంగాణ ప్రస్తావన వచ్చినప్పుడు ప్రొఫెసర్ జయశంకర్ ప్రస్తావన లేకుండా తెలంగాణ ఉండదు. ఓరుగల్లు గడ్డ మీద నుండి ఆ మహనీయుడిని తలుచుకోవడం మన అందరి బాధ్యత అని, వారు తెలంగాణ భావజాలాన్ని బతికించి అందిస్తే ఆయన ఉద్యమ స్ఫూర్తిని కేసీఆర్ కొనసాగించి రాష్ట్రాన్ని తెచ్చారు. 14 ఏళ్ల పోరాటంలో, 10 ఏళ్ల పాలనలో మన తెలంగాణ ఆత్మగౌరవాన్ని విలసిల్లచేసి, రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ వన్ గా నిలబెట్టారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇదివరకు మనం మన తెలంగాణ యాసలో మాట్లాడితే హేళనగా చూసేవాళ్ళు, కానీ స్వరాష్ట్రం సిద్ధించిన తర్వాత 10 ఏళ్ల స్వపరిపాలనలో మన యాసకు భాషకు ప్రాభవం పెరిగిందని, 2001లో కేసీఆర్ ఉద్యమం మొదలు పెట్టిన తర్వాత మన యాసను సగర్వంగా మైకుల ముందు మాట్లాడే పరిస్థితి వచ్చిందని, గత 25 ఏళ్లలో దేశంలో రెండు ప్రాంతీయ పార్టీలు మాత్రమే మనుగడలో ఉన్నాయి.. అందులో ఒకటి టీడీపీ, ఇంకోటి బీఆర్ఎస్అలాంటి ఉద్యమ పార్టీ రజతోత్సవ సభ ఘనంగా



నిర్వహించబోతున్నామని, ఈ సభ తో బీఆర్ ఎస్ పార్టీ చరిత్రలో నిలిచిపో తుందన్నారు. ఈ బహిరంగ సభను విజయవంతం చేయడం కోసం సోదరుడు రాకేష్ రెడ్డి ముందుపడి ఇంతటి మంచి పాటను గొప్పగా పాటను రూపొందించడం చాలా సంతోషం అన్నారు. అనంతరం రాకేష్ రెడ్డి మాట్లాడుతూ.. పాట తెలంగాణ ప్రజల ప్రాణం పేద ప్రజల పేగు బంధం పాట వందల ప్రసంగాల సారాన్ని ఒక్క పాట చెప్తుందని, లక్షలాది మందిని సన్మార్గంలో నడిపిస్తుంది. అందుకే ఈ తెలంగాణ గడ్డ తో ఒక విడదీయరాని అనుబంధం ఉందని, ఈ పాట గిరిజనుల దరువు నుండి, హరిజనుల దండోరా నుండి పుట్టింది. గొల్ల కురుమల డోలు నుండి డమరుకం నుండి పుట్టింది. ఆడబిడ్డల మువ్వల సవ్వడి నుండి ఈ సంగీతం పుట్టింది.ఈ పాట కాలే కడుపుతో వంగి నాట్లేస్తున్న తల్లి పొత్తిళ్లల్లోనుంచి పుట్టిందని, అందుకే ఈ తెలంగాణ

వివరాలు 2లో

# గోదావరి -బనకచర్లను ఆపండి

☛నదీ యాజమాన్య బోర్డులకు ఇఎన్‌సి లేఖ




**హైదరాబాద్,24(పిసిడబ్ల్యూ న్యూస్):** గోదావరి, కృష్ణా నదీ యాజమాన్య బోర్డులకు తెలంగాణ నీటిపారుదల శాఖ ఇంజనీర్–ఇన్–చీఫ్ లేఖ రాసింది. గోదావరి – బనక చర్ల లింక్ విషయంలో ఏపీ ముందు కెళ్లకుండా చూడాలని లేఖలో పేర్కొంది. ఎలాంటి అనుమతుల్లేకుండా ప్రాజెక్టు చేపడుతున్నారని గతంలో తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం తెలిపామని ఈఎన్సీ వెల్లడించింది. పనులు విభజన చట్టం, –ట్రైబ్యునల్ అవార్డులకు విరుద్ధమని... తెలంగాణకు నష్టం జరుగుతుందన్న ఈఎన్సీ తెలిపింది. ఈ నెల ఏడో తేదీన జరిగిన జీఆర్ఎంబీ సమావేశంలోనూ ఈ అంశాన్ని ప్రస్తావించామంది. ప్రతిపాదన ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని ఆ రోజు జీఆర్ఎంబీ ఛైర్మన్, ఏపీ సభ్యులు సమాధానం ఇచ్చారని తెలిపింది. కానీ, మరుసటి రోజే గోదావరి – బనకచర్ల లింక్ కోసం ఏపీ ప్రభుత్వం

వివరాలు 2లో

## 14 మంది మావోయిస్టుల లొంగుబాటు

**వరంగల్,ఏప్రిల్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** ఓవైపు నక్సల్స్ ఏరివేత కార్యక్రమంముమ్మరంగా సాగుతున్న వేళ..కొందరు లొంగుబాట పట్టారు. వరంగల్‌లో 14 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన వారిని ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి మీడియా ముందుకు తీసుకొచ్చారు. ఒక్కో మావోయిస్టుకు రూ.25వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ..రెండు నెలలుగా మావోయిస్టుల లొంగుబాట్లను ప్రోత్సహిస్తున్నాం. ఈ ఏడాది 250 మంది సరెండర్ అయ్యారు. నేడు 14 మంది లొంగిపోయారు. వీరిలో ఇద్దరు ఏరియా కమిటీ– సభ్యులు ఉన్నారు. తక్షణ సహాయంగా ఒక్కొక్కరికి రూ.25వేలు అందజేశాం. మావోయిస్టులు హింసాయుత విధానాలు వదిలివేసేలా చేయడమే మా ఉద్దేశం. ఏ రాష్ట్రానికి చెందిన మావోయిస్టులు వచ్చి లొంగిపోయినా సహకారం అందిస్తాం. జనజీవన స్రవంతిలో కలిస్తే ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.

## ములుగు కర్రగుట్టల్లో ఎన్‌కౌంటర్

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నట్లు నిఘావర్గాలకు ఇటీవల సమాచారం అందింది. దీంతో కర్రగుట్ట అటవీ ప్రాంతంలో భద్రతాబలగాలు రెండు రోజులుగా కూంబింగ్ ఆపరేషన్ చేపట్టింది. అటవీ ప్రాంతం మొత్తాన్ని అష్టదిగ్బంధనం చేయడంతో పాటు హెలికాప్టర్లతోనూ మావోయిస్టుల కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలోనే తారసపడ్డ మావోయిస్టులపై కాల్పులు జరిపి ఐదుగుర్ని హతమార్చారు. ఈ కూంబింగ్ ఆపరేషన్ నేపథ్యంలో భీమారంపాడు గ్రామస్తులు ఎవరూ కూడా బయటకు రావద్దని భద్రతా బలగాలు హెచ్చరికలు జారీ చేశాయి. కాగా, ఈ ఆపరేషన్ గురించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నేటి నుంచి భారత్ సమ్మిట్

- ఘనంగా నిర్వహిస్తామన్న భట్టి



**హైదరాబాద్,ఏప్రిల్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** భాగ్యనగరంలో భారత్ సమ్మిట్ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నట్లు– తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. నేటి నుంచి జరిగే ఈ సమ్మిట్‌కు ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో నిపుణులను ఆహ్వానిస్తున్నట్లు– తెలిపారు. ప్రపంచశాంతి, అహింస, న్యాయం, పెట్టు–బడులే లక్ష్యంగా ఈ సమ్మిట్ నిర్వహించనున్నట్లు– చెప్పారు. ఈ సమ్మిట్‌లో ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన నాయకులు, నిపుణులకు తెలంగాణ ప్రభుత్వ విజన్ గురించి వివరిస్తాం. ఇందిరా మహిళా శక్తి బజార్లు, గ్రామాల్లో ఉపాధి కల్పన తదితర అంశాల గురించి చెబుతాం. ఎకనమిక్ జస్టిస్, పొలిటికల్ జస్టిస్, సోషల్ జస్టిస్, జెండర్ జస్టిస్, యూత్ జస్టిస్, ఎకలాజికల్ జస్టిస్, పీస్ జస్టిస్ పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తాం అని మంత్రి తెలిపారు.

## ఉగ్రదాడి నేపథ్యంలో పాక్ మైకమిషన్‌లో సంబరాలు

(మొదటి పేజీ తరువాయి)

తెలుస్తోంది. అందుకు ఆధారాలు కూడా ఉన్నాయి. తాజాగా ఆ కార్యాలయంలోకి ఓ వ్యక్తి కేకు తీసుకువెళ్లాడు. మీడియా ప్రతినిధులు ఆ కేకు ఎందుకని ప్రశ్నించగా.. అతను సమాధానం చెప్పకుండా తప్పించుకొని లోపలికి వెళ్లాడు. దీంతో పాక్ అధికారులు ఉగ్రదాడిని సెలబ్రేట్ చేసుకున్నట్లే తెలుస్తోంది. దీనిపై తీవ్రస్థాయిలో నిరసనలు వ్యక్తమవుతున్నాయి. పాకిస్థాన్ హై కమిషన్ ఎదుట పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారు

## గోదావరి -బనకచర్లను ఆపండి

(మొదటి పేజీ తరువాయి)

జలహారతి కార్పోరేషన్ ఏర్పాటు– చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని తెలంగాణ ఈఎన్సీ పేర్కొంది. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే స్పందించి ఏపీని నిలువరించాలి. పోలవరం ప్రాజెక్టు, తాడిపూడి ఎత్తిపోతల పథకాలపై ఇందుకు సంబంధించిన ఎలాంటి టెండర్ల పక్రియ చేపట్టవద్దు. కృష్ణా జలాలకు సంబంధించి –ట్రైబ్యునల్ లో వాదనలు జరుగుతుండగా... జలాల మళ్లింపు కోసం ఉత్తర్వులు ఇవ్వరాదు. ఏపీ జారీ చేసిన జలహారతి కార్పోరేషన్ ఉత్తర్వులను నిలిపివేసేలా చూడాలని తెలంగాణ ఈఎన్సీ లేఖలో స్పష్టం చేసింది.




## ఉగ్రవాదంపై పోరులో ప్రభుత్వానికి మద్దతు

(మొదటి పేజీ తరువాయి)

నిలుస్తామని భరోసా ఇచ్చారు. ప్రస్తుత పరిస్థితిని సమావేశానికి వచ్చిన వివిధ పార్టీల నేతలు అడిగి తెలుసుకున్నారు. ఉగ్రవాద చర్యలకు గట్టి జవాబు చెప్పాల్సిన అవసరం ఉంది. ఈ దిశలో తామంతా ప్రభుత్వానికి అన్ని విధాలుగా సహకరిస్తామని సమావేశానికి వచ్చిన కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ చెప్పారు. ప్రతిపక్షాలన్ని కూడా పహల్గామ్ దాడులను ఖండిస్తున్నాయి. దాడులకు కారకులు అయిన వారిని గుర్తించడం,తెరెనుకున్న శక్తులను కనగొని చర్యలు తీసుకోవడం అత్యవసరం అన్నారు.చిరకాలంగా చితికిపోతున్న కశ్మీర్ పట్ల దేశం యావత్తూ ఆవేదన చెందుతోంది. ప్రత్యేకించి ఇక్కడ శాంతియుత వాతావరణం నెలకొనేలా చేసేందుకు ప్రభుత్వం ముందుకు రావల్సి ఉంది. ఈ క్రమంలో ప్రభుత్వ చర్యలకు తమ పార్టీ మద్దతు ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ నేత మల్లికార్జున ఖర్గే కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. రాహుల్ గాంధీ శుక్రవారం అనంత్‌నాగ్‌లో పర్యటిస్తారని పార్టీ అధ్యక్షులు ఖర్గే ఆ తరువాత మీడియాకు తెలిపారు. ఉగ్రవాదంపై తీవ్రస్థాయి పోరు తప్పదు. ఈ దిశలో దేశం అంతా కలిసికట్టుగా వ్యవహరించాల్సి ఉందని టిఎంసి ఎంపి సుదీప్ బందోపాధ్యాయ చెప్పారు. ప్రస్తుత పరిస్థితి గురించి ఈ సమావేశంలోనే ఇంటలిజెన్స్ బ్యూరో సీనియర్ అధికారులు, ప్రభుత్వ తరఫు ప్రతినిధులు ఎంపిలకు వివరించారు. భద్రతా వైఫల్యాలు ఉన్నట్లు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజూ తెలిపారు.గురువారం జరిగిన అఖిలపక్ష భేటీకి ఖర్గే , టిఎంసి ఎంపీలు, నేతలు తరలివచ్చారు. ఉగ్రవాదం అణచివేతకు అన్ని చర్యలు తీసుకుంటుందని , ప్రతిపక్షాలకు ప్రభుత్వం తరఫున రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. అయితే ఎటువంటి చర్యలకు దిగుతామనేది, ఎప్పుడు? ఎక్కడా అనేది వివరించలేదు. ప్రతిపక్షం కూడా ఈ విషయంలో వివరాలకు పట్టుబట్టలేదని వెల్లడైంది. ఇప్పటి సమావేశంలో అంతా కలిసి సానుకూల నిర్ణయానికి వచ్చామని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజూ విలేకరులకు తెలిపారు.**ప్రధాని రాలేదెందుకు : ప్రశ్నించిన ఆప్ ఎంపి సంజయ్ సింగ్...** కీలక అఖిలపక్ష సమావేశానికి ప్రధాని మోడీ ఎందుకు రాలేదని ఆప్ ఎంపి సంజయ్ సింగ్ ప్రశ్నించారు. ఆయన వాదనను కాంగ్రెస్ నేత ఖర్గే సమర్థించారు. ఎందుకు రాలేదనే విషయంపై అధికారిక వివరణ అవసరం అన్నారు. ఇకపై ప్రధాని నాయకత్వంలో అఖిలపక్షం జరగాల్సి ఉందని సంజయ్ సింగ్ తెలిపారు. సమావేశానికి ముందు ఎంపిలు , నేతలు అంతా లేచి నిలబడి పహల్గామ్ మృతుల సంతాపసూచకరంగా ఓ నిమిషం నివాళి అర్పించారు. సమావేశానికి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, విదేశాంగ మంత్రి జైశంకర్ కూడా వచ్చారు. సమావేశానికి ముందు రాజ్‌నాథ్ సింగ్ ఈ దాడులు, ఇప్పటి సమావేశం అవసరం గురించి వివరించారు. తరువాత ఇంటలిజెన్స్ బ్యూరో డైరెక్టర్ తపన్ దెకా 20 నిమిషాల నిడివి ఉండే వీడియో ద్వారా ఉగ్రవాద దాడి వివరాలను ప్రతిపక్ష నేతలకు చూపించారు. తరువాత పలువురు నేతల ప్రశ్నలకు ఆయన హెూం మంత్రి అమిత్ షా నుంచి వివరణల నడుమ సమాధానాలు ఇచ్చారని వెల్లడైంది.

## ఉగ్రవాదులు ఎక్కడ నక్కినా వెతికి శిక్షిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

చెల్లిచుకోక తప్పదన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా బిహార్‌లోని మధుబనిలో ఏర్పాటు–చేసిన కార్యక్రమంలో ప్రధాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా పహల్గాంలో ఉగ్రదాడి గురించి ఆయన ప్రస్తావిస్తూ.. ముష్కరులకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. వారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. తొలుత తన ప్రసంగం ఆరంభంలో పహల్గాం మృతులకు ప్రధాని నివాళులర్పించారు. మోదీతో పాటు సభలోని వారంతా ఒక నిమిషం పాటు మౌనం పాటించి అంజలి ఘటించారు. అనంతరం దాడి గురించి ప్రధాని స్పందించారు. వారు భారత్ ఆత్మపై దాడి చేసే దుస్సాహసం చేశారు. ప్రపంచానికి మేము చెప్పేది ఒక్కటే.. ఉగ్రవాదులను, వారికి సాయమందించిన వారందరికీ గుర్తించి శిక్షిస్తాము. భూమి అంచుల వరకూ వారిని వెంటాడి పట్టుకుంటాము. ఉగ్రవాదంతో భారత్ ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీయలేరని మోదీ నిప్పులు చెరిగారు. పహెల్గామ్‌లోని బైసారంలో పర్యటనకు వచ్చిన టూరిస్టులను మంగళవారం నాడు ఉగ్రవాదులు కిరాతకంగా హత్య చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది మృతి చెందారు. ఈ దాడి కుట్రదారు పాక్‌పై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బుధవారం మోదీ అధ్యక్షతన సమావేశమైన కేబినెట్ కమిటీ–పాక్‌పై పలు చర్యలకు ఉపక్రమించింది. సింధు నదీ జలాల ఒప్పందాన్ని నిలుపుదల చేయడంతో పాటు– దౌత్య పరమైన చర్యలకు ఉపక్రమించింది. పాక్‌లో భారత సాయుధదళాల సలహాదారులను వెనక్కు పిలిపించుకోవడంతో పాటు– ఇక్కడున్న పాక్ రక్షణ శాఖ సలహాదారులను కూడా దేశం వీడాలని ఆదేశించింది. ఈ క్రమంలో ప్రధాని మాట్లాడుతూ ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు యావత్ దేశం అండగా ఉంది. క్షతగాత్రులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఈ ఉగ్రదాడి కారణంగా ఓ తల్లి కుమారుడిని కోల్పోయింది. ఓ సోదరికి జీవిత భాగస్వామి దూరమయ్యాడు. కార్గిల్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతిఒక్కరిలోనూ బాధ, ఆగ్రహం ఉన్నాయి. ఇది కేవలం పర్యాటకులకు జరిగిన దాడి మాత్రమే కాదు.. భారత ఆత్మపై దాడి చేసేందుకు శత్రువులు చేసిన సాహసం అని మోదీ అన్నారు. పహల్గాం ఉగ్రదాడి వెనక ఉన్నవారు.. కుట్రలో భాగమైన వారికి ఊహకందని రీతిలో శిక్ష విధిస్తాం. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి, ట్రాక్ చేసి, శిక్షిస్తామని యావత్ భారతీయులకు హామీ ఇస్తున్నా. బాధితులకు న్యాయం చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తాం. ఈ విపత్కర పరిస్థితిని ఎదుర్కొనేందుకు దేశం మొత్తం దృఢ సంకల్పంతో ఉంది. ఉగ్రవాదుల స్వర్గధామాన్ని నిర్వీర్యం చేసేందుకు సమయం ఆసన్నమైంది. ఉగ్రమూకల వెన్నెముకను 140 కోట్ల మంది విరిచేస్తారని ప్రధాని గట్టిగా హెచ్చరించారు. ఈ సందర్భంగా భారత్‌కు అండగా నిలిచిన దేశాలకు ప్రధాని కృతజ్ఞతలు తెలియజేశారు. మానవత్వాన్ని విశ్వసించే ప్రతిఒక్కరూ మాకు అండగా నిలిచారు. వారందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నా. ఉగ్రవాదంతో భారత ఐకమత్య స్ఫూర్తిని బద్దలు కొట్టలేరు. ఉగ్రవాదానికి శిక్ష తప్పదని మోదీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కూడా ఉగ్రవాదుల ఘాతుకాన్ని ఖండించారు. ఉగ్రవాదంపై పోరులో యావత్ దేశం ఏకమైందని అన్నారు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు నరమేధానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చినవారు పర్యాటకులను చుట్టుముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ యువకుడు ప్రాణాలు కోల్పోయారు.

## పదేళ్ల బిఆర్ఎస్ పాలన స్వర్ణయుగం

(మొదటి పేజీ తరువాయి)

పంచాయతీరాజ్ దినోత్సవం జరుపుకుంటు–న్న వేళ.. పల్లెసీమలే దేశానికి పట్టు–గొమ్మలన్న మహాత్మా గాంధీ ఆశయాలే స్ఫూర్తిగా బీఆర్ఎస్ పాలనలో ప్రాణం పోసిన 'పల్లెప్రగతి'ని గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది. సమైక్య పాలనలో దశాబ్దాలపాటు– దగాపడ్డ పల్లెలను దర్జాగా కాలర్ ఎగరేసుకునే స్థాయికి తీర్చిదిద్దిన సందర్భాలు అపూర్వం. అనితర సాధ్యం.' అని పేర్కొన్నారు. సమస్యల సుడిగుండంలో విలవిలలాడిన ప్రతి పల్లె నాడు సకల సౌకర్యాల హరివి÷–లలైంది. కేసీఆర్ సంకల్పంతో ప్రతి పల్లెసీమ ప్రగతిసీమగా మారింది. ప్రతి పల్లెలో డంప్ యార్డు తప్ప.. చెత్త కంపు లేని స్థితి వచ్చింది. కూలిపోయే స్థితి ఉన్న ఖాళీ ఇండ్ల కిరికిరి నుంచి పొంగిపొర్లే మురికి కాలువల శుభ్రత వరకూ ప్రతి సమస్యకు పదేళ్ల పాలనలో శాశ్వత పరిష్కారం దొరికింది. కలుషిత నీటి కలకలం లేకుండా, సీజనల్ రోగాల చింతలేకుండా సాగిన పంచాయతీల ప్రస్థానం గ్రామ స్వరాజ్యంలో ఓ స్వర్ణయుగం.' అని కేటీఆర్ రాసుకొచ్చారు. పచ్చదనానికి కొదవ లేకుండా, నిధులకు కొరత లేకుండా, విధులకు ఆటంకం లేకుండా, ప్రతి ఊరును మెరుగైన జీవనానికి మారుపేరుగా మార్చింది కేసీఆర్ విజనే. దేశంలో 3 శాతం జనాభా ఉన్న తెలంగాణ, పల్లెప్రగతిలో 30 శాతం అవార్డులను గెలుచుకోవడం పల్లె ప్రగతిలో భాగస్వాములైన ప్రతి ఒక్కరి విజయం. నాడు పదేళ్లపాటు– మురిసిన పల్లె, కాంగ్రెస్ పాలనలో నేడు మళ్లీ కన్నీరు పెడుతోంది. కాంగ్రెస్ పాలనలో గ్రామస్వరాజ్యం పూర్తిగా గాడితప్పింది. ఏడాదిన్నర గడిచినా స్థానిక సంస్థలకు ఎన్నికలు లేవు. 15వ ఆర్థిక సంఘం నిధులు లేవు. గ్రామాల్లో కనీస వసతులు లేవు. పల్లె ప్రజలకు గుక్కెడు మంచినీళ్లు దిక్కు లేవు.' అని కేటీ–ఆర్ నేటి దుస్థితిని వివరించారు.చివరికి రాష్ట్రంలో పంచాయతీ సిబ్బందికి వేతనాలు లేవు. ఉపాధి హామీ కూలీలకు పనిదినాలు లేవు. మాజీ సర్పంచ్‌ల బిల్లులకే మోక్షం లేదు. దేశంలోనే ఆదర్శ గ్రామాలకు చిరునామాగా నిలిచిన తెలంగాణ పల్లెలు అధ్వాన పరిస్థితులకు అడ్రస్‌గా మారడం అత్యంత బాధాకరం. ఢిల్లీ పార్టీలను నమ్మిన పాపానికి పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిన తీరును తెలంగాణ పల్లె ప్రజలు గమనిస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉండి తీవ్ర అన్యాయం చేస్తున్న బీజేపీకి, పచ్చని పల్లెలను సంక్షోభంలోకి నెట్టిన కాంగ్రెస్ పార్టీకి జనం కర్రుకాల్చి వాతపెడుతరని హెచ్చరించారు.

## ఎగిసెర బలే ఎగిసెర సారే రావాలంటూ.. ఓరుగల్లు పిలిచెర" పాటను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ కవిత

(మొదటి పేజీ తరువాయి)

గడ్డ మీద పుట్టిన పాటలో పౌరుషం తొణికిసలాడుతుందన్నారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ ఒక యుద్ధనౌక అయితే తెలంగాణ మాట వారి తూటాల్లాంటి మాటలు వలస దోపిడి ధారులపై పిరంగులయి పేలా అన్నారు. ఈ తెలంగాణ గడ్డ మీద పుట్టిన పాట నవాబులను వణికించింది. రజాకార్లను తరిమికొట్టింది. అంతటి బలం మన తెలంగాణ గడ్డలో పురుడుపోసుకున్న పాటలో ఉందని, కాబట్టి, బీఆర్ఎస్ రజతోత్సవ సభ సందర్భంగా సభ కోసం పాటను అంకితం ఇవ్వాలని రూపొందించడం జరిగిందని, ఈ సభ విజయవంతం కావడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో పాటలు రూపొందిస్తున్నారని అది తెలంగాణ కవుల, కళాకారుల చైతన్యానికి ప్రతీక అని అన్నారు.పద్మ శ్రీ గడ్డం సమ్మయ్య మాట్లాడుతూ..ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మన కళలకు, కళా రూపాలను పూర్వ రవైభవం వచ్చిందని, కేసీఆర్ చేసిన 14 ఏళ్ల పోరాటం, 10 ఏళ్ల పాలనలో వృథా కాలేదని కొనియాడారు. నాలాంటి కళాకారులను గుర్తించి పద్మ శ్రీ కి అర్హుడని నా పేరును కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేశాడని, వారి కృషి వల్ల నాలాంటి కళాకారులు గుర్తించబడి పద్మ శ్రీ వరించిందని అన్నారు. వారు స్వయంగా కళాభిమాని కాబట్టి కళలకు ప్రాధాన్యత ఇచ్చారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కవులు, కళాకారులకు, కళాభిమానులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉగ్రదాడిపై సోకాల్డ్ సెక్యులరిస్టులు మాట్లాడరేం

- రాహుల్ విదేశాలకు వెళ్లినప్పుడల్లా ఏదో అలజడి
- మెదక్ ఎంపి రఘునందన్ రావు విమర్శలు



**సిద్దిపేట,ఏప్రిల్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** జమ్మూ కశ్మీర్‌లోని పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఖండించారు. ఈ సందర్భంగా అమరులకు సంతాపం తెలిపారు. పహల్‌గామ్‌లో తీవ్ర వాదుల చర్య దుర్మార్గమైనదని అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ... అన్యపుణ్యం తెలవని 27మంది పర్యాటకులను ఉద్రవాదులు దుర్మార్గంగా చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ విదేశాలకు వెళ్లినప్పుడల్లా దేశంలో అలజడులు జరుగుతున్నాయని ఆరోపించారు. జమ్మూ కశ్మీర్‌లో తెలంగాణకి చెందిన 150మంది పర్యాటకులు ఉన్నారని తెలిపారు. ఈ దాడి ఘటనపై సోకాల్డ్ సెక్యులర్ మేధావులు ఎందుకు నోరు మెదపడం లేదని.. వారికి దేశం పట్ల ప్రేమ లేదా అని ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు. తమిళనాడు సిఎం స్టాలిన్, కమలహాసన్, ప్రకాశ్‌రాజ్ ఎందుకు జమ్మూ కశ్మీర్ ఘటనపై నోరు మెదపడం లేదని.. ఈ దేశంపై మీకు ప్రేమ లేదా అని ఎంపీ రఘునందన్ రావు నిలదీశారు. టెర్రరిస్ట్ సంస్థలపై మోదీ ప్రభుత్వం ఖచ్చితంగా చర్యలు తీసుకుంటు–ందని అన్నారు. రాబర్ట్ వాద్రా బీజేపీపై బురదజల్లటం మానుకోవాలని.. ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీ నిర్ణయాల వల్ల హైదరాబాద్‌లో అభివృద్ధి జరగలేదని విమర్శించారు. ఒవైసీ పేద ముస్లింల కోసం ఆలోచించడం లేదని చెప్పారు. డెవలప్‌మెంట్‌కి ముస్లింలను దూరంగా ఉంచేది ఏంఐఎం పార్టీ అని విమర్శించారు. గత రెండు రోజులుగా ఉమ్మడి మెదక్ జిల్లాలో జరుగుతున్న సంఘటనలు బాధాకరమని ఎంపీ రఘునందన్ రావు అన్నారు. ఒక వర్గానికి చెందిన కొంతమంది శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మదర్సాల గురించి రేవంత్ ప్రభుత్వం ఆలోచించాలని చెప్పారు. తెలంగాణను ఇస్లామిక్ అడ్డాగా మార్చేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. హిందూ ధర్మం పరమత సహనాన్ని పాటించమని చెబుతోందని అన్నారు. హిందూ దేవాలయాల మీద దాడులు చేస్తే ప్రజలు ఊరుకునే పరిస్థితిలో ప్రస్తుతం లేరని అన్నారు. మతం పేరిట జరిగిన దాడులను హిందువులు ఖండించాలని.. ఆలోచించాలని చెప్పారు. రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని మదర్సాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం అల్లకల్లోలంగా మారిందని ఎంపీ రఘునందన్ రావు విమర్శించారు.

# రైతు శ్రేయస్సు కోసమే భూ భారతి చట్టం

- భూ భారతితో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం
- భూ భారతితో రైతుల భూములకు పటిష్టమైన రక్షణ





**హనుమకొండ, ఏప్రిల్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** భూ వివాదాల శాశ్వత పరిష్కారా నికి నూతన ఆర్ ఓఆర్ చట్టం ఎంతగానో దోహదపడుతుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి ఆర్.ఓ.ఆర్ చట్టంపై జఫర్ గడ్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. భూ భారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలను రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పనలో ప్రజలు అడిగిన సమస్యలను జిల్లా కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భూ భారతి చట్టంతో రైతుల భూములకు రక్షణ లభిస్తుందని అన్నారు. రైతులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించిన రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి నిపుణుల కమిటితో వివిధ రాష్ట్రాల్లో అధ్యయనం చేసి పటిష్టమైన చట్టాన్ని రూపొందించి అమల్లోకి తెచ్చిందని తెలిపారు. ప్రత్యేకించి రైతులకు భూములపై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ ద్వారా ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొన్నారని కానీ భూ భారతి చట్టం ద్వారా అన్ని సమస్యలు సులభంగా, పరిష్కరించడానికి అవకాశం ఉందని అన్నారు. భూ సమస్యలపై రైతులు మీసేవలో దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరిస్తారని వెల్లడించారు. ధరణిలో అప్పీలు చేయడానికి అవకాశం లేదని సివిల్ కోర్ట్ కు వెళ్లాలని, కానీ భూ భారతి చట్టంలో తహశీల్దార్ నుండి ఆర్డీఓ, ఆర్డీఓ నుండి కలెక్టర్, కలెక్టర్ నుండి ల్యాండ్ ట్రిబ్యునల్ నకు వెళ్లాడానికి అవకాశం కల్పించారని అన్నారు. ఈ చట్టం వల్ల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని పేర్కొన్నా రు. అదే విధంగా రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసే ముందు భూముల వివరాలు పూర్తిస్థాయిలో సర్వే చేసి మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని సూచించారు. సాదాబైనామా దరఖాస్తులు కూడా పరిష్కారమవుతాయని తెలిపారు. భూదార్‌కార్డుల జారీ, ఇంటి స్థలాలు, ఆబాది, రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, తహసీల్దార్, ఎంపిడివో, రెవెన్యూ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

- దళారులను నమ్మి మోసపోవద్దు రైతులకు ఎమ్మెల్యే సూచన




**భూపాలపల్లి, ఏప్రిల్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** భూపాలపల్లి మండలంలోని కమలాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు. రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే వరి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా జాగ్రత్తపడాలని రైతులకు సూచించారు.ధాన్యం తీసుకురాబోతున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే అక్కడున్న వివిధ శాఖల అధికారులకు ఆదేశించారు.కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేలా అధికారులు ప్రతిరోజూ పర్యవేక్షణ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నేతలు, వివిధ శాఖల అధికారులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు ఉన్నారు.

# ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో అంతమొందించాలి..

- ఉగ్రవాదులకు మతం, కులం, మానవత్వం ఉండదు
- అమాయక భారతీయులను చంపడం హేయమైన చర్య
- పహల్గాం ఉగ్ర దాడిని ఖండించిన ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్...



**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** జమ్మూ, కాశ్మీర్లోని పహల్గంలో, దేశ, విదేశీ పర్యాటకులపై దాడులు చేసిన ఉగ్రవాదులను అంతమొందించాలని, జమియతుల్ ఉలేమా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు, మజ్లీస్ తహఫుజ్ ఖత్మే నబువ్వత్ రిలీజియస్ ట్రస్ట్ ఉమ్మడి కరీంనగర్ అధ్యక్షుడు ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ ఒక ప్రకటనలో గురువారం అన్నారు. జమ్ము కాశ్మీర్ లోని పహల్గంలో జరిగిన ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదానికి కులం, మతం, మానవత్వం ఉండదన్నారు. వారిలోని ఉన్మాదమే ఉగ్రవాదానికి మూలమై అమాయకుల ప్రాణాలు తీస్తుందన్నారు. దేశంలో ఎలాంటి ఉగ్రవాదాన్నైనా కూకటి వేళ్లతో అంతమొందించాల్సిన అవసరం ఉందని భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గాయపడ్డ క్షతగాత్రులందరూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇది యావత్తు భారత జాతి పై జరిగిన దాడిగా అభివర్ణించారు. అమాయక భారతీయులను, విదేశీ పర్యాటకులను చంపడం ఉగ్రవాదులకు అలవాటైపోయిందని, ఇలాంటి హేయమైన చర్యలను దేశ ప్రజలు ఎప్పటికీ సమర్థించబోరని చెప్పారు.

# బాక్సింగ్ కోచింగ్ వాల్ పోస్టర్ ఆవిష్కరించిన బిఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగిరి రమేష్ కొండ్రా నర్సింగరావు




**హనుమకొండ, ఏప్రిల్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** బాబుజి నగర్ లోని వైట్ ఫిట్నెస్ స్టూడియోలో నిర్వాహకులు ముప్పిడి వెంకటేష్ ఆధ్వర్యంలో గురువారం బాక్సింగ్ ట్రైనింగ్ సెంటర్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగిరి రమేష్ కొండ్ర నర్సింగరావు పాల్గొని బాక్సింగ్ కోచింగ్ సెంటర్ పోస్టర్ ను ఆవిష్కరణ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ వ్యాయమం చేయడం అవసరమని ప్రపంచవ్యాప్తంగా బాక్సింగ్ కు మంచి ఆదరణ ఉన్నదని భారత బాక్సింగ్ గొప్ప వారసత్వాన్ని కలిగి ఉన్నదని బాక్సింగ్ కు చారిత్మాత్మక చరిత్ర ఉందని అలాగే ప్రజలకు మంచి ఫిట్నెస్ జిమ్ము తో పాటు బాక్సింగ్ కోచింగ్ పెట్టడం ముప్పిడి వెంకటేష్ గారికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామని, బాక్సింగ్ కోచ్ మారపల్లి ప్రవీణ్ వివరిస్తూ.. ఎన్ని సంవత్సరాల నుండి 23 సంవత్సరాల విద్యార్థిని విద్యార్థులకు, యువతి యువకులకు ఏప్రిల్ 25 నుండి మే 15 వరకు ఉదయం ఐదున్నర గంటల నుండి 6:30 గంటల వరకు బాక్సింగ్ కోచింగ్ ఇవ్వబడునని, ఈ సదవకాశాన్ని వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిమ్ ప్రొప్రేటర్ ముప్పిడి వెంకటేష్, టిఆర్ఎస్ నాయకులు గబ్బెట శ్రీనివాస్, ఎంకే మూర్తి, ముప్పిడి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# కర్రె గుట్టలలో జరుగుతున్న కూంబింగ్‌ను ఆపివేయాలి



**భువనగిరి, ఏప్రిల్ 24 (పి సిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ఈరోజు భువనగిరి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివాసీ పోరాట హక్కుల పోరాట సంఘీభావ వేదిక జిల్లా కన్వీనర్ బట్టు రామచంద్రయ్య ఆధ్వర్యంలో తెలంగాణ ములుగు జిల్లాలో కర్రెగుట్టలపై జరుగుతున్న ఎన్కౌంటర్ కూంబింగ్ ను నిలిపివేయాలని నిరసన కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు కాశపాక మహేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను అంతం చేసామని దండకారణ్యంలో వందలాది సైనిక క్యాంపులు వేలాది గా పారా మిలటరీ డిఆర్జి కోబ్రా సైనిక బలగాలను మోహరించి వందలాది మంది అమాయక ఆదివాసీ గిరిజన ప్రజలను పట్టుకోని కాల్చి చంపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని రాజ్యాంగ బద్దంగా పరిపాలించాల్సిన ప్రభుత్వం రాజ్యాంగానికి విరుద్ధంగా మారణకాండ సాగించడం సరైనది వెంటనే తెలంగాణ లో కొనసాగుతున్న ఈ కూంబింగ్ ను ఆపాలని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున ఎడవ గ్యారంటీ గా హామీ ఇచ్చిన ప్రజాస్వామిక హక్కుల కాపాడుతామన్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయం పై ఇప్పటి వరకు స్పందించకపోవడంతో సిగ్గుచేటని ఇప్పటికైనా వెంటనే స్పందించి భద్రతా బలగాలను వెనక్కి పంపి ఏజెన్సీ ప్రాంతంలో మామూలు పరిస్థితులను కల్పించాలని అదేవిధంగా మావోయిస్టు పార్టీ ప్రకటించిన శాంతి చర్చల ప్రతిపాదన విషయమై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపి చర్చల ప్రక్రియను కొనసాగించి అమాయక ఆదివాసీ గిరిజన ప్రజల జాతి హణనాన్ని ఆపాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కొంమడుగు నర్సింహ్మా, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, ఐద్వా జిల్లా అధ్యక్షులు బట్టుపల్లి అనురాధ, టిపీఎఫ్ జిల్లా కార్యదర్శి రాసాల నర్సింహ్మా, సిఐటియుసి కార్యదర్శి దాసరి పాండు, సిపిఎం టౌన్ అధ్యక్షులు మాయ కృష్ణ, సిపిఐ టౌన్ అధ్యక్షులు పుట్ట రమేష్ డిటీఎఫ్ బాధ్యులు జి శ్రీనివాస్ చారి, లక్ష్మయ్య, వెంకటేష్, అభిలాష్ పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం సజీవ దస్తావేజు: దళిత ఫాంథర్ నేత కీర్తి డోలే




**ముంబై ఏప్రిల్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** గొప్ప సామాజిక కార్యకర్త జగదీష్ నగర్కర్ 4వ సంస్మరణ నిమిత్తంగా "75 ఏళ్ల భారత రాజ్యాంగం పురోగతి, ప్రస్తుత స్థితి, భవిష్యత్తు" అంశంపై సదస్సు జరిగింది. ఇందులో అర్.పి.ఐ నేత ప్రవీణ్ మోరే, బిఎంసీ మాజీ అధికారి నరేంద్ర పగారే, త్రిరత్న బౌద్ధ సమాఖ్యకు చెందిన ధమ్మచారి బోధిసేన్, మాజీ బిఎంసీ అధికారి ప్రకాష్ పాటిల్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య మార్గదర్శకులుగా బాంబే హైకోర్టు లాయర్, దళిత పాంథర్ నాయకులు కీర్తిబావు డోలే మాట్లాడుతూ భారత రాజ్యాంగం సజీవమైన దస్తావేజు అంటూ కొనియాడారు. స్వతంత్రం అనంతరం రాజ్యాంగం అవశ్యకృత, జ్యుడీషియల్ రివ్యూ విశిష్టతలు, సుప్రిమసి ఆఫ్ కన్స్టిట్యూషన్, రాజ్యాంగ నైతికత అనే బహుముల్య అంశాలను సవిస్తరంగా వివరించారు. మరో గైడ్ ప్రొఫెసర్ జయమంగల్ ధనరాజ్ భారత రాజ్యాంగం 75ఏళ్ల పాటు దేశంలో చెక్కు చెదరకుండా బలంగా ఉండడానికి పలు కారణాలను చక్కగా వివరించారు. బుధవారం సాయంత్రం బాందిల్కి సామాజిక సంస్థ, రుణానుబంద్ అభియాన్ ల ఆధ్వర్యంలో దాదర్లోని నాయర్ హాల్లో సదస్సు నిర్వహించారు. ఈ సభకు అధ్యక్షత ప్రమోద్ సావంత్ చేయగా, కమలాకర్ షిండే వ్యాఖ్యాతగా వ్యవహరించారు. "బాందిల్కి" కార్యకర్తలైన రూపేష్ పురాల్కర్, ప్రదీప్ షిందే, సతీష్ నికల్జే, ప్రకాశ్ అశ్వేకర్, తుషార్ కాంబ్లే, మూలనివాసి మాలజీ పాల్గొన్నారు.

## రజతోత్సవ సభ ప్రాంగణాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్




**గంగాధర, ఏప్రిల్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్ పార్టీ 27వ రజతోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్‌లో జరగనున్న బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లను చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, వరంగల్ ఎల్కతుర్తిలో గురువారం చొప్పదండి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. బహిరంగ సభ ఏర్పాట్లపై కార్యకర్తలతో చర్చించారు.సుంకె మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ ఓ చారిత్రక ఘట్టంగా మిగలాలన్నారు. ఊరు, వాడ దండులా కదిలి సభను జయప్రదం చేయాలన్నారు.ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ సభతో కాంగ్రెస్‌లో వెన్నులో వణుకుపుట్టాలన్నారు.

# శ్రీ వేణుగోపాల స్వామి భూముల వేలం



**రామడుగు,ఏప్రిల్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల అనుసారం కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గుండి గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయ భూములను కౌలు ద్వారా సేద్యం చేయుటకు శుక్రవారం బహిరంగ వేలము వేయబడునని దేవాదాయ శాఖ ఈవో మారుతి గురువారం ప్రకటనలో తెలిపారు. సర్వేనెంబర్ 207 ఒక ఎకరం 17 గుంటలు, 208లో ఒక ఎకరం 28 గుంటలు, 209లో ఒక ఎకరం మూడు గుంటలు,189/ఎ మూడు ఎకరాల పంతొమ్మిది గుంటలు,189/బి మూడు ఎకరాల 15 గుంటలు, 210లో ఐదుగుంటలు,465లో రెండు ఎకరాల 29 గుంటలు. మొత్తం 13 ఎకరాల 9 గుంటల భూమిని కౌలు పొందడానికి ఒక్కొక్క సర్వే నెంబర్ కు 2000 రూపాయల ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనాలని అన్నారు. కౌలు భూమి కాల పరిమితి రెండు సంవత్సరాలు మాత్రమే ఉంటుందని తెలిపారు.

## మార్కెట్ లోపల స్థలం ఉన్నప్పటికీ మార్కెట్ బయట వచ్చి కూరగాయలు అమ్ముతున్న పట్టించుకోని అధికారులు...

**కరీంనగర్ టౌన్,ఏప్రిల్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణంలోని అశోక్‌నగర్ లోగల రైతుబజార్ శనివారం కూరగాయల మార్కెట్ లోపల స్థలం ఉన్నప్పటికీ మార్కెట్ బయట వచ్చి కూరగాయలు అమ్ముతున్నారు, బయట అమ్మడం వల్ల మార్కెట్ లోపల అమ్మకందారులకు వ్యాపారాలు లేక మరియు ప్రజలకు ఇబ్బంది కలుగుతుందనీ, రోడ్డు పై వాహనాలు నిలపడం వల్ల ట్రాఫిక్ జామ్ అవడం జరుగుతుందనీ స్థానికులు చెబుతున్నారు, ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్



**టేక్మాల్, ఏప్రిల్ 24(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** మెదక్ జిల్లా టేక్మాల్ మండలం లో ని ఎలకుర్తి, చల్లపల్లి గ్రామాలలో ఎఫ్ పి ఓ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ సందర్శించి, కొనుగోళ్లను పరిశీలించారు. జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని పర్యవేక్షించి, కొనుగోళ్ల రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించాలని, రైతుల పూర్తి వివరాలను రికార్డుల్లో స్పష్టంగా నమోదు చేయాలని ఆదేశించారు.కొనుగోళ్లు పూర్తైన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎప్పటికప్పుడు ఓపీఎంఎస్ లో కొనుగోళ్ల వివరాలను నమోదు చేయాలని, తద్వారా సకాలం లో రైతుల ఖాతాల్లోకి నగదు జమ అవుతుందని సూచించారు. టేక్మాల్ తహసిల్దార్ తులసీరామ్, ఆర్ఐ సాయి శ్రీకాంత్, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల చంద్రమౌళి మాదిగ



**భూపాలపల్లి, ఏప్రిల్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** భూపాలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలోఎంఆర్పిఎస్ మండల సీనియర్ నాయకులు రత్న రవి మాదిగ కుమారుడు రత్న వంశీ వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన అంబాల చంద్రమౌళి మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిట రింగ్ కమిటీ మెంబర్ నోముల శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జయశంకర్ భూపాలపల్లి జిల్లా సీనియర్ నాయకులు కన్నూరి కుమార్ మాదిగ ఎం ఎస్ పి మండల సీనియర్ నాయకులు పులిపాక భద్రయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ పెద్దాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు మోకిడి అశోక్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బొమ్మ కంటి రమేష్ ఎం ఈ ఎఫ్ నాయ కులు పెద్దాపూర్ గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పాల్ అమ్మగారికి నివాళు లర్పించిన కార్పొరేటర్ విజయశ్రీ-రజాలి

**హనుమకొండ, ఏప్రిల్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** కాజీపేట 47 వ డివిజన్ లోని మిత్రుడు పాల్ అమ్మ మృతి చెందగా.., ఈ విషయం తెలుసుకొని, 63 డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ-రజాలి వారి నివాసానికి వెళ్లి, ఆమె భౌతికాయానికి పూలమా లవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబానికి మనోధై ర్యాన్ని ఇవ్వాలని ఆ భగవంతుని ప్రార్థించారు. కార్పొరేటర్ వెంట మైనారిటీ నాయకులు మహ్మద్ అబ్దుల్ షబ్బీర్ హనుమకొండ జిల్లా మైనారిటీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ బిలాల్ బబ్లు నద్దునూరి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



# భూపాలపల్లిలో మెగా జాబ్ మేళాను విజయవంతం చేద్దాం

- గ్రామ, మండల, జిల్లా స్థాయిలో పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలి..
- ఈనెల 27వ తేదీన నిర్వహించబోయే జాబ్ మేళా ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే..
- జాబ్ మేళాకు సుమారు పదిహేను వేల మంది వచ్చే అవకాశాలు ఉన్నందున తగిన విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే జీఎస్సార్ సూచనలు..





**భూపాలపల్లి టౌన్, ఏప్రిల్24 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈనెల 27వ తేదీన భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ హాల్లో జరిగే మెగా జాబ్ మేళా కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి సుమారు పదిహేను మంది హాజరయ్యే అవకాశాలు ఉన్నాయని, వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో తగు ఏర్పాట్లు చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వివిధ శాఖల జిల్లా అధికారులకు కీలక సూచనలు చేశారు. ఈరోజు గురువారం పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ హాల్లో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని పలు కీలక సూచనలు చేశారు. ఇప్పటివరకు 7,624 మంది నిరుద్యోగుల పేర్లు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. గ్రామాల నుండి జిల్లా కేంద్రానికి చేరుకోవడానికి రవాణా సౌకర్యం, మంచి నీరు, మజ్జిగ, అల్పాహార తదితర ఏర్పాట్లను చేసుకోవాలని అధికారులకు సూచించారు. పుష్ప గ్రాండ్ లో మంచినీటిని ఏర్పాటు చేయాలని సింగరేణి జీఎం కు సూచించారు. ఎందరో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే ఈ మహోన్నత కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ తమ ఇంటి కార్యక్రమంగా భావించి రావాలని కోరారు. అత్యవసర మందులు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, అవసరమైతే అంబులెన్స్ ను ఏర్పాటు చేయాలని వైద్యాధికారులకి తెలిపారు. కొంతమంది ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోలేని వారి కోసం అదే రోజు నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. అందుకు కంపెనీల వారీగా ఖాళీలను తెలిపే విధంగా పెద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. టాస్క్ కంపెనీ ప్రతినిధులు ఒకరోజు ముందుగానే హైదరాబాద్ నుండి భూపాలపల్లికి వచ్చే అవకాశం ఉన్నందున సింగరేణి, జెన్కో అధికారులు వారికి వసతితో పాటు భోజన సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా, గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శి, మండల స్థాయిలో ఎంపీడీవో, ఎమ్మార్వో, జిల్లా స్థాయిలో స్థానిక సంస్థలు కన్వీనర్ గా ఉంటారన్నారు. మనందరం సమష్టి బాధ్యతగా సమన్వయం చేసుకుంటూ ఇట్టి జాబ్ మేళాను విజయవంతం చేయాలని సూచించారు.

## బస్ ప్రమాదంలో గాయపడిన యువకునికి కందుల రాజన్న పటేల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం





**కరీంనగర్,ఏప్రిల్24(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణం హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన ఐతా సంతోష్ ఇటీవల జరిగిన బస్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సంతోష్ కాళ్ళ వేళ్లను తొలగించడానికి సర్జరీ చేయాలని వైద్యులు నిర్ణయించిన నేపథ్యంలో ఆసుపత్రి ఖర్చుల కోసం కందుల రాజన్న పటేల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కందుల రూ.5,000 ఆర్థిక సహాయాన్ని మానవత్వంతో అందజేశారు.ఇట్టి కార్యక్రమంలో కరీంనగర్ కాంగ్రెస్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్, ట్రస్ట్ చైర్మన్ కందుల సాగర్, వ్యవస్థాపక సభ్యుడు తోట సాగర్ పాల్గొని చెక్కును సంతోష్ కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో హౌసింగ్ బోర్డు కాలనీ నివాసులు రంగనాయకుల శ్రీనివాస్, ఉప్పమల్ల సంజీవ్,బొంగోని రాజు, గాదర్ల మల్లేశం, బస్వరాజు సుధాకర్, ఆదిత్య శర్మ, ధర్మపురి మాధురి , కాలనీమహిళలు,కందుల రాజన్న పటేల్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సంకినేని రాణాప్రతాప్, పెద్ది సందీప్, బండారి అమర్, ఎర్రోజు సాయికృష్ణలు పాల్గొన్నారు.

## ఉగ్రవాద దాడులకు నిరసనగా న్యాయవాదుల ర్యాలీ...

**కరీంనగర్,ఏప్రిల్24(పీసీడబ్ల్యూ న్యూస్):** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గంలో ఇటీవల ఉగ్రవాదులు చేసిన హింసాత్మక దాడిని నిరసిస్తూ, కరీంనగర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు గురువారం ర్యాలీ నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగంపల్లి నాగరాజ్ నేతృత్వంలో న్యాయవాదులు విధులను బహిష్కరించి నల్ల బ్యాడ్జీలు ధరించి జిల్లా కోర్టు నుంచి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు నినాదాలతో ర్యాలీగా వెళ్లారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ, పర్యాటకులపై జరిగిన ఈ దాడి దేశ ప్రతిష్టను దిగజార్చే చర్యగా ఉందని, భిన్నత్వంలో ఏకత్వంతో జీవించే భారతీయ ప్రజల మధ్య సామరస్యాన్ని దెబ్బతీసే ప్రయత్నమని వ్యాఖ్యానించారు. ఉగ్రవాదంపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చనిపోయిన వారి కుటుంబాలకు సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కందుల అరుణ్ కుమార్, సభ్యులు బాస సత్యనారాయణ, కొరివి వేణుగోపాల్, పాక సజన్ కుమార్, కుసుంబ కృష్ణ రావు, కోమల ఆంజనేయులు,కల్లెపెల్లి లక్ష్మయ్య, చిలువేరు విక్రమ్,హర్జిత్ సింగ్, గోపాల్ రెడ్డి, ప్రభాకర్, రాజేశ్వర్ రావు, బేతి మహేందర్ రెడ్డి, శ్రావణ్, జి. శ్రీనివాస్, కిరణ్ కుమార్, రమేశ్, గణేశ్,గంగాధర్, నరసింహారెడ్డి శ్రీనివాస్ లతో పాటు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం

- బి విజయ సారధి సిపిఐ జిల్లా కార్యదర్శి





**కురవి ఎప్రిల్ 24(పి. సి.డబ్ల్యూ న్యూస్):** రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ భారత రాజ్యాంగ మూల సూత్రాలకు విఘాతం కలిగిస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం పై ఉద్యమించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి పిలుపునిచ్చారు.కొరివి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం బి ప్రభేష్ అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న బి విజయ సారధి మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా పాలన చేస్తున్న బిజెపి భారత రాజ్యాంగ వ్యవస్థలను నా భిన్నం చేస్తూ మత విద్వేషాలను రెచ్చగొడుతూ క్లారిటీ వర్గాలపై విచ్చలవిడిగా దాడులు చేస్తూ రాజ్యాంగంలో కల్పించిన అవకాశాలను తుంగలో తొక్కి లౌకిక వ్యవస్థకు గొడ్డలిపెట్టుగా మారిన బిజెపి పాలనపై ప్రజాస్వామిక శక్తులు ఏకమై ప్రతిఘటించాలని కోరారు మే నెలలో శాఖ మండలం మహాసభలు నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.**ఆత్మ చైర్మన్‌గా నల్లు సుధాకర్ రెడ్డి కి ఘన సన్మానం**... ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ గారు మరిపెడ డివిజన్ ఆత్మ చైర్మన్ గా నల్లు సుధాకర్ రెడ్డి ఎంపిక కావడం పట్ల పార్టీ జిల్లా కార్యదర్శి హర్షం వ్యక్తం చేసి మండల నాయకులు ఘన సన్మానం చేశారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లూరు నాగేశ్వరరావు కురవి మరిపెడ డోర్నకల్ దంతాలపల్లి మండల కార్యదర్శులు కరణం రాజన్న మారగాని బాలకృష్ణ తురక రమేష్ పోలెపాక వెంకన్న నాయకులు బుర్ర సమ్మయ్య బుడమ వెంకన్న దొంతు రాంమ్మూర్తి, తురక రమేష్ ,నర్సింగం గురవయ్య బసవ కొమరయ్య, బొల్లం ఉప్పలయ్య కలగూర నాగరాజు, కన్న వెంకన్న, దూది కట్ల సారయ్య , బొల్లు వెంకన్న చంద్రయ్య పాల్గొన్నారు.

## కురవి ప్రశాంతి నిలయంలో ఆరాధన మహోత్సవం

- సాటిమనిషికి సహాయపడడమే సత్యసాయి మార్గం...
- శక్తిమేరకు సేవ చేయాలి.., ప్రతి ఒక్కరిపై ప్రేమ చూపాలి...
- శ్రీసత్య సాయిసేవాసమితి కన్వీనర్ సిహెచ్ శ్రీనివాస్







**కురవి, ఏప్రిల్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** ఎవరి శక్తి మేరకు వారు సమాజంలోని తమ సాటి మనుష్యులకు సహాయం చేయాలనేదే భగవాన్ శ్రీ సత్యసాయి మార్గమని శ్రీసత్యసాయిసేవాసమితి కురవి శాఖ కన్వీనర్ సిహెచ్ శ్రీనివాస్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కురవి మండలకేంద్రంలో ఆరాధన దినోత్సవాన్ని గురువారం భక్తిప్రపత్తులతో నిర్వహించారు. పూజాకార్యక్రమాల అనంతరం నారాయణసేవ లో బాగంగా సత్యసాయిసేవాసమితి బాద్యులు కురవి ఆలయం వద్ద, ధాన్యపుకొనుగోలు కేంద్రం వద్ద పులిహోర ప్రసాదం తోపాటు, పండ్లు, మిఠాయిల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ.. సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మానవ సేవాకార్యక్రమాలు చేసేవారంటేనే భగవంతునికి ఎంతో ఇష్టమని, మన స్థోమతకు తగినట్లుగా ఆకలితో ఉన్నవారికి రెండు అరటిపండ్లు ఇచ్చిన, చదువుపై ఆసక్తి ఉన్న పేద విద్యార్థికి రెండు పెన్నులు, నాలుగు నోట్ బుక్ లు కొనివ్వగలిగినా జీవితానికి గొప్ప సంతృప్తి, భగవంతుని దీవెనలు లభిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ సేవచేయలని.., ప్రతి ఒక్కరిని ప్రేమించాలనేదే సాయిబాబా చెప్పిన మార్గమని గుర్తు చేసారు. ప్రతి ఒక్కరూ ఒక్కసారైనా పుట్టపర్తి క్షేత్రాన్ని దర్శించుకోవాలని, అక్కడ ప్రశాంతనిలయంలో గడిపితే ఖచ్చితంగా గొప్ప మానసికప్రశాంతతను పొంది, భవిష్యత్ కార్యాచరణ కోసం శక్తివంతంగా రీచార్జ్ అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయిసేవాసమితి బాధ్యులు గండేపల్లి తిరుమలరావు-లక్ష్మీ దంపతులతోపాటు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ప్రశాంతి హాస్పిటల్‌కు ఐఎస్ఓ, ఎన్ఏబిహెచ్ గుర్తింపు

- పలువురు అభినందనలు









**ఖమ్మం, ఏప్రిల్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ఖమ్మం పట్టణం నెహ్రూ నగర్ లోని ప్రశాంతి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఐఎస్ఓ, ఎన్ఏబిహెచ్ గుర్తింపును పొందినట్లు హాస్పటల్ యాజమాన్యం డాక్టర్ కేసోజ్ భారత్ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం నగరంతో పాటు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, నల్గొండ, కృష్ణా జిల్లాలతో పాటు ఉమ్మడి రాష్ట్రంలోనే సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందిస్తూ పేద మధ్యతరగతి ప్రజలకు అత్యాధునిక వైద్యం అందించామని పేర్కొన్నారు. అందరికీ అతితక్కువ ఫీజులుతో వైద్యం చేసినందుకు యాజమాన్యాన్ని అభినందిస్తూ భవిష్యత్తులో కూడా అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని అభినందిస్తూ ఐఎస్ఓ డైరెక్టర్ అభినందనలు తెలిపారని డాక్టర్ భరత్ బాబు తెలిపారు. నాణ్యత, నిజాయితీ నిబద్ధత కలిగిన వైద్యులు ఉండడంతో ప్రశాంతికి అరుదైన గౌరవం లభించిందని ఈ సందర్భంగా వైద్యులకు డాక్టర్ భరత్ బాబు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా హాస్పిటల్ లో సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ భాస్కర్, డాక్టర్ బసవయ్య చౌదరి, డాక్టర్ కృష్ణ ప్రసాద్, డాక్టర్ హేమంత్, డాక్టర్ రాజ్ కుమార్, డాక్టర్ జీవన్ కుమార్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రాడ్యుయేషన్ డే ప్రథమ వార్షికోత్సవ వేడుకలు





**పెద్దపల్లి, ఏప్రిల్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలో సన్‌షైన్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్కూల్ కరస్పాండెంట్ నసీర్, గౌరవ అతిథులుగా బుర్రా నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ నసీర్ మాట్లాడుతూ బాలల అభివృద్ధి కోసం ఎన్నో వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తున్నాం. అందులో భాగంగా రీఓపెన్ డే వేడుకలు, స్వాతంత్ర ,గణతంత్ర దినోత్సవం, ఫుడ్ ఫెస్టివల్, విహారయాత్ర , కృష్ణాష్టమి, బతుకమ్మ వేడుకలు, సంక్రాంతి సంబరాలు , క్రిస్మస్ డే, మ్యాథ్స్ డే అనేకమైన అభ్యాస కార్యకలాపాలు. మూడవ తరగతి చదువుతున్న దీక్షిత్ విద్యార్థి ఢిల్లీలో జరిగిన జాతీయస్థాయి యోగ పోటీలలో బంగారు పథకం సాధించారని తెలిపారు.రాబోయే విద్యా సంవత్సరం కూడా పిల్లల కోసం అనేకమైన కార్యక్రమాలు మరియు డిజిటల్ క్లాస్, డాన్స్ క్లాస్ కూడా నిర్వహించబోతున్నారని తెలిపారు.నా సేవలను పిల్లల విద్య కోసం అంకితం చేశాను,తల్లిదండ్రులు పిల్లల కోసం ఆయన ఎప్పటికీ అందుబాటులో ఉంటాను అని పేర్కొన్నారు.అలాగే, నేటి సమాజంలో నైతిక విలువలు, చక్కటి ఆచారాలను బోధించడం తల్లిదండ్రుల బాధ్యత అని తెలిపారు. పిల్లల విజయానికి తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని, వారు ఎప్పుడూ తమ పిల్లలకు తోడుగా ఉండాలని సూచించారు. వేసవి సెలవుల సమయంలో పిల్లలు అప్రమత్తంగా ఉండేలా చూడాలని, అనవసరంగా బయటకు పంపకూడదని పిలుపునిచ్చారు.అతిథిగా పాల్గొన్న బుర్రా నారాయణ మాట్లాడుతూ, విద్యారంగంలో నసీర్ సేవలు ఎంతో మానవీయంగా, హృదయపూర్వకంగా ఉన్నాయని ప్రశంసించారు. తన మనవరాళ్లు నసీర్ ప్రోత్సాహంతో 10 GPA సాధించారని తెలిపారు.వారు పడే కృషిని అనే అభినందించారు. తల్లిదండ్రులు పెట్టిన నమ్మకానికి అనే నిజాయితీగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అరెల్లి సుజాతా రమేష్, గ్రామ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, పంపటి శ్రీకాంత్ , నవీన్, నిహారిక, మమత, అంజుమ్, చిత్ర, సుప్రియ, శ్రీలక్షిత, మౌనిక ,జెస్సీ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు , పూర్వ విద్యార్థులు మరియు అభిమానులు వేడుకల్లో పాల్గొని విజయవంతం చేశారు. పాల్గొన్న వారందరూ స్కూల్ మేనేజ్‌మెంట్‌ను ప్రశంసించారు.

# సిసి రోడ్, సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ విజయ-శ్రీ రజాలి





**హనుమకొండ, ఏప్రిల్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** 62, 63వ డివిజన్ లోని కాజీపేట పోలీస్ స్టేషన్ నుండి సోమిడి దాకా నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్, సెంట్రల్ లైటింగ్ సిస్టం నిర్మాణ పనులను ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ కలిసి కార్పొరేటర్ విజయ శ్రీ రజలి ప్రారంభించారు. మన అభివృద్ధి దాత నిత్యం ప్రజలతో అభివృద్ధి కోసం పాటుపడే నాయకుడు అధికారంలో వచ్చిన 15 నెలల్లో 62 63 డివిజన్లో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి మా 62, 63 డివిజన్ కార్పొరేటర్లు జక్కుల రమ-రవీందర్ యాదవ్, విజయ శ్రీ -సయ్యద్ రజాలి తరపున పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ కాజీపేట అభివృద్ధి అంటే కాజీపేట పోలీస్ స్టేషన్ నుండి సోమిడి సుభాష్ చంద్రబోస్ విగ్రహం వరకు సిసి రోడ్డు, సెంట్రల్ లైటింగ్ సిస్టం, కాజీపేట బస్టాండ్ సాధించినందుకు కాజీపేట డివిజన్ కోసం అనునిత్యం పోరాటం చేసినందుకు, హిందూ ముస్లిం క్రిస్టియన్లకు తల మూడు ఎకరాల భూమి స్మశాన వాటిక కాబరిస్థాన్ మరియు క్రిస్టియన్ సోదరులకు అందరికీ చేసినందుకు మా అందరి తరపున మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ కాజీపేట అభివృద్ధి దాత అంటే ఎవరు కాజీపేట అభివృద్ధి అంటే మా నాయిని రాజేందర్ అన్న అని ప్రజలు అనుకోవాలని కోరుకుంటూ నిత్యం ప్రజల సేవలో ఉండే మీరు మరెన్నో ఉన్నతమైన శిఖరాలు ఉన్నతమైన పదవులు పొందాలని ఆ దేవుని ప్రార్థిస్తూ మీ అభివృద్ధి కోసం మీ అభివృద్ధి పనుల కోసం నేను ఏమి మాట్లాడలేను అడగనిది అమ్మ కూడా అన్నం పెట్టదు కానీ అడగకుండానే అభివృద్ధి చేసే ఒక ఎమ్మెల్యేని మిమ్మల్ని చూస్తున్నాం నా రాజకీయ జీవితంలో ఇంత అభివృద్ధి కాజీపేటకు జరుగుతుందంటే అది కేవలం మీ ద్వారా మీ వెనకాల ఎవరూ గైడెన్స్ ఇస్తున్నారు.. నాకు తెలియదు గానీ నేను మాత్రం బహిరంగంగా చెప్తున్నాను అమ్మ గోదా రెడ్డి, అల్లుడు విష్ణువర్ధన్ రెడ్డి ప్రతి వ్యక్తి వెనకాల ఒక ఆదిశక్తి ఉంటుందని అందరూ అంటారు. అది మా జరిపించే దాత నాయిని నీలిమక్క కనిపించని ఆ నాలుగో సింహమే నీలిమక్క అని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రమూకలను అంతం చేయాల్సిందే...ఉగ్రవాదానికి

# కులం, మతం, మానవత్వం ఉండదు..!

- ఈ..ఉగ్రదాడి యావత్తు భారత జాతిపై జరిగింది
- అమరుల కుటుంబాలకు సానుభూతి, గాయపడ్డ వాళ్లు త్వరగా కొలుకోవాలి
- పహేల్గాం ఉగ్రదాడిని ఖండించిన ఎంఐఎం జిల్లా ఇంచార్జి గులాం అహ్మద్ హుస్సేన్..



**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** ఉగ్రవాదులకు, ఉగ్రవాదానికి కులం, మతం, మానవత్వం ఉండదని ఉగ్రముకలను సర్జికల్ స్ట్రైక్స్ చేసి అంతం చేసి వారికి దీటైనా జవాబు ఇవ్వాలని ఎంఐఎం పార్టీ కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్, నగర పార్టీ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, భారత ప్రభుత్వానికి, గురువారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. జమ్మూ కాశ్మీర్ లో పహల్గంలో దేశ, విదేశీ పర్యాటకులపై జరిగిన ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాద దాడి హిందువులపైనో లేక ముస్లిములపైనో జరిగిన దాడి కాదని, యావత్తు భారత జాతిపై దాడి జరిగిందన్నారు.నిజానికి ఏమతానికి చెందిన వ్యక్తులు ఉగ్రవాదానికి పాల్పడినా వారిలో ఉగ్రవాదం చెయ్యటానికి పురిగొల్పేది వారి మతం కాదు, వారిలో ఉరకలేసే ఉన్మాద భావజాలం మాత్రమేనన్నారు. ఎందుకంటే ప్రతీ మతంలోనూ మహాత్ములు, మహనీయులు, మంచివారు కూడా ఉంటారన్నారు. అందుకే ఏమతమూ ఉగ్రవాదాన్ని ప్రేరేపించదని, ఉగ్రవాదులు మతాన్ని బట్టి ఉగ్రవాదం చెయ్యరని... వారిలో ఉండే ఉన్మాద, రాక్షస, ఛాందస భావజాలాలే వారితో ఉగ్రవాదం చేసేలా ప్రేరేపిస్తాయన్నారు. కనుక ఉగ్రవాదులను ఉగ్రవాదులుగానే చూడాలి తప్ప వారికి మతాన్ని అంటగట్టకూడదన్నారు. కాశ్మీర్ లోని పహల్గామ్ లో జరిగిన ఉగ్రవాద ఘటనను హిందూ, ముస్లిములని తేడాలేకుండా యావత్తు భారత జాతి ఖండించాల్సిందేనన్నారు. ఒక మూరు?ణ్ణి బట్టి మొత్తం జాతిని విమర్శించే వాళ్లు కాస్త ఆలోచించాలన్నారు. ఇకనైనా ఈ ఉగ్రవాద భూతాన్ని పూర్తిగా అంతం చేసేలా ప్రభుత్వాలు గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ఉగ్రవాదుల దాడుల్లో మృతి చెందిన అమరులకు నివాళులర్పిస్తున్నామని, మృత వీరుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. దాడిలో గాయపడ్డ వారందరూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# తొర్రూర్ బస్టాండ్‌లో దొంగలు పడ్డారు

- మహబూబాబాద్ కు చెందిన మహిళ పుస్తెల తాడు మాయం
- పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అప్రమత్తమైన పోలీసుల బృందం బస్టాండ్లో తనిఖీలు నిర్వహించారు
- ఉన్న సీసీ కెమెరాలు పనిచేయవు, కొత్త సీసీ కెమెరాలు దరి చేరవు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు



**తొర్రూరు ప్రతినిధి, ఏప్రిల్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు టీజీఎస్ ఆర్టీసీ బస్టాండ్ లో సరైన సీసీ కెమెరాలు లేవని నిర్ధారించుకుంటున్న దొంగలు ఇదే అదనుగా భావించి దొంగతనాలకు పాల్పడుతున్నారు. ప్రస్తుతం తొర్రూర్ బస్టాండ్ ఆవరణలో తోరూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ 8 సీసీ కెమెరాలు చిన్నవిబిగించారు. అందులో నాలుగు పని చేయడం లేదని నిర్ధారించారు. మహబూబాబాద్ చెందిన ఒక మహిళ బస్సు ఎక్కే క్రమంలో తన పుస్తెలతాడును కోల్పోయింది. ఈ విషయాన్ని సదరు మహిళ ముందుగా కంట్రోల్ రూమ్ లో ఫిర్యాదు చేసింది. వెంటనే ఆమె తోరూర్ పోలీస్ స్టేషన్లో లిఖితపూర్వ ఫిర్యాదు ఇవ్వడంతో పోలీసుల బృందం తొర్రూర్ బస్టాండ్ ఆవరణలో తనిఖీలు నిర్వహించారు. వారు ప్రయాణికులకు విజ్ఞప్తి చేస్తూ ఎవరి వస్తువులు వారు భద్రపరుచుకునే విధంగా చూసుకోవాలని బంగారం ధర పెరిగిపోవడంతో దొంగలు దొంగతనానికి విరుచుకుపడుతున్నారని బస్టాండ్ లో ఉన్న ప్రయాణికులు అందరికీ మైకుల ద్వారా విన్నవించారు. బస్టాండ్ లో ఉన్న సీసీ కెమెరాలు వారు పరిశీలించగా 8 ఉన్నాయని అందులో నాలుగు పని పనిచేయటం లేదని తెలిపారు. భారీ సిసి కెమెరాలు ఏర్పాటు చేసేందుకు దొంగతనాలను అరికట్టే విధంగా చూడాలని తొర్రూర్ టి జి ఎస్ ఆర్ టి సి బస్ డిపో మేనేజర్ ను కోరుతూ కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి రాజేందర్ రెడ్డి బర్త్ డే సందర్భంగా గత సం.లో లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. ఆరు నెలలు గడిచినప్పటికీ కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయకపోవడంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయకపోవడంతో ఇచ్చిన నిధులు ఉన్నాయా?, అన్యాక్రాంతం అయ్యాయా అని కొందరు పరిశీలకులు అనుమానం వ్యక్తం చేస్తున్నా రు?. బస్టాండ్ ఆవరణలో ఇప్పటికైనా భారీ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# పుట్టుచీర కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి

**వనపర్తి:ఏప్రిల్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుమ్మరి గోవిందు కూతురు పుట్టుచీర కార్యక్రమానికి హాజరైన లినేషనల్ హెడ్ ఏఐపిసి హెల్త్ కేర్ ప్రొఫెషనల్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి వారితో పాటు వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యం.రాజేంద్రప్రసాద్ యాదవ్ ఆ చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వనపర్తి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎం దేవన యాదవ్, నాగార్జున,చరణ్, శ్రీరంగాపురం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామచందర్,సింగిల్ విండ్ డైరెక్టర్ శ్రీను,కంబలాపూర్ మాజీ ఎంపీటీసీ ఎల్ల స్వామి, మండల ఉపాధ్యక్షులు అశోక్ రెడ్డి, శ్రీరంగాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగాధర్ యాదవ్,మండల సోషల్ మీడియా సోప్పరి రమేష్, మాజీ వార్డ్ మెంబర్ మద్దిలేటి,టౌన్ ఎస్సీ సెల్ శ్రీను,తిరుపతయ్య,తోట రవి,ల్యాబ్ సురేష్, రాజు,జానంపేట ఇమ్రాన్, లక్ష్మణ్ సాగర్,చింతల కృష్ణయ్య, రమేష్,తదితరులు పాల్గొన్నారు.



# నల్లచెరువు కట్ట సుందరీకరణకు ప్రత్యేక చర్యలు

**- అహ్లాదకరంగా తీర్చిదిద్దాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే**



**వనపర్తి :ఏప్రిల్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** వనపర్తి పట్టణం నల్ల చెరువు సుందరీ కరణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.గురువారం అయన నల్ల చెరువు కట్టపై ఉదయపు నడక చేపట్టారుకట్ట పై ఉన్న పట్టణ వాసులతో అయన మాట్లాడారు.నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ లోని యువకులతో, చిన్నారులతో మాట్లాడారుకట్టపై ఉన్న చెట్ల ను తొలగించి పూలచెట్లను నాట్టాలని సూచించారు.కిరణం దుకాణ దారులతో ముచటించారు చిరువ్యాపారులతో మాట్లాడా రు నల్లచెరువు కట్టను పూర్తి స్థాయిలో సుందరీకరణ చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వనపర్తి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మాజీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టుచీర కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి



**వనపర్తి,24(పిసిడబ్ల్యూ న్యూస్):**కడుకుంట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోవర్ధన్ కూతురు పుట్టుచీర కార్య క్రమానికి హాజరైన లినేషనల్ హెడ్ ఏఐపిసి హెల్త్ కేర్ ప్రొఫె షనల్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎం దేవన్న యాదవ్ కృష్ణ కుమార్ రెడ్డి డీలర్ రాములు చిలక శంకరయ్య పరశురాములు పాల్గొన్నారు

# నిరుపేద కుటుంబానికి వ్యాల్ల హరీష్ రెడ్డి చేయూత..!

**- పేద ముస్లిం యువతి వివాహానికి విహెచ్ఆర్ ఫౌండేషన్ ద్వారా పదివేల రూపాయల ఆర్థిక సహాయం..!**



**గోదావరిఖని: ఏప్రిల్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** రామగుండం కార్పొరేషన్ 47వ డివిజన్ కీ చెందిన నిరుపేద ముస్లిం కీర్తి శేషులు అజీమ్ కుమార్తె ఆఫీఫా వివాహ ఖర్చులకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ఆదేశానుసారం విహెచ్ఆర్ ఫౌండేషన్ ద్వారా 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. మాజీ కో అప్షన్ మేంబర్ తస్నిమ్ భాను జహీద్ పాషా ఆధ్వర్యంలో గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో తస్నిమ్ భాను మాట్లాడుతూ.. అమెరికాలో వున్నా కూడా రామగుండం నియోజకవర్గంలో ప్రతి పేదవాడి కష్టాన్ని తెలుసుకొని వారి సమస్యలు పరిష్కారించె విధంగా ఆర్థిక సహాయం అందించడంలో వ్యాల్ల హరీష్ రెడ్డి ముందుంటారని ముస్లిం సమాజంలో వారి సేవల వలన చాలా మంది పేద కుటుంబాలు లబ్ది పొందుతున్నాయని అన్నారు. రామగుండం నియోజకవర్గం ముస్లిం సమాజం తరుపున వారికి ధన్యవాదములు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొలాడి శ్రీనివాస్ రావు, బూరుగు వంశీకృష్ణ, రొడ్డ సంపత్, కొల్లూరి ప్రసాద్, షఫీ ఖాన్ ముస్లిం మత పెద్దలు తహసీన్, జానీ మియా, ఖాజా మయి నోద్దిన్, షాకీర్ మౌలానా, ఫరూక్ బాయ్, పర్వీన్ రహీమా తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ కమిషనరేట్‌లో లొంగిపోయిన 14 మంది మావోయిస్టులు

**హనుమకొండ, ఏప్రిల్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ కి చెందిన 14 మంది సభ్యులు మల్టీ జోన్-1 ఐజిపి, ఎదుట వరంగల్ కమీషనరేట్ నందు లొంగిపోయారు. తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్ కమిషనరేట్ పోలీసుల సమక్షంలో అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులను తెలంగాణ ప్రభుత్వం ఎదుట లొంగిపోవడం కోసం జిల్లాల వారిగా నిర్వహిస్తున్నటువంటి “పోరు కన్నా ఊరు మిన్న, మన ఊరికి తిరిగి రండి” “ఆపరేషన్ చేయూత “ వంటి అనేక ఆదివాసీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా లొంగిపోయినటు వంటి నిషేదిత మావోయిస్టు సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయల గురించి తెలుసుకుని హింసాత్మక నక్సలిజం మార్గాన్ని వదిలిపెట్టి కుటుంబంతో కలిసి ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని నిర్ణయించుకొని, వివిధ హెూదాలో పనిచేయుచున్న 14 మంది నిషేధిత సిపిఐ మావోయిస్టులు ఏరియా కమిటీ సభ్యులు (ACM)– 02, పార్టీ సభ్యులు (PM) 07, మిలిషియా కమాండర్ 01, మిలిషియా సభ్యులు - 04, మొత్తం 14 మంది గురువారం మల్టీ జోన్-1 ఐజిపి ఎదుట గురువారం లొంగిపోవడం జరిగింది. **లొంగిపోయిన వారి వివరాలు:** AOBSZC డివిజనల్ కమిటీలో పని చేసిన గాలికొండ ఏరియా కమిటీకి చెందిన ఏరియా కమిటీ సభ్యుడు మడవి అంద, రాజేష్, కేంద్ర కమిటీ సభ్యుడు గాజర్ల రవి, ఉదయ్ కి చెందిన ప్రొటెక్షన్ టీం లో పని చేసిన ఏరియా కమిటీ సభ్యురాలు సోడి కోసి. వివిధ మావోయిస్టు పార్టీ డివిజన్ కమిటీలలో పని చేసినటువంటి పార్టీ సభ్యులు అయిన మరకం హిడుమే, మడకం జోగి, కోవాసి జోగి, పోడియం భూమిక, సోడి కోసి, వెన్నెల, సోడి బుద్రి, బద్రి, మడవి పూజే, హేమ్లా సోను, సోడి రమేష్ భీమా, మిలిషియా సభ్యులుగా పని



చేసిన అట్టం బుద్ర, కోవాసి ఇడుమ, కోర్సా లాలు, హేమ్లా సుక్కు అర్జున్, కోర్సా సుక్కు, పై లొంగిపోయినటు వంటి మావోయిస్టు పార్టీ సభ్యులు అగ్రనాయకుల ఆదేశాల మేరకు ఛత్తీస్గఢ్, ఒరిస్సా రాష్ట్రలలో అనేక పలు విధ్వంసకర సంఘటనలలో పోలీసులపై దాడి చేసిన ఘటనలలో అమాయక ప్రజలను ఇన్ఫార్మర్ల నెపంతో హత్య చేసిన పలు సంఘటనలలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మల్టీ జోన్-1 ఐజిపి మాట్లాడుతూ.. గడిచిన సంవత్సర కాలంగా తెలంగాణ రాష్ట్ర పోలీసులు నక్సల్ వ్యతిరేక కార్యక్రమాలలో విశేషంగా కృషి చేయడం జరిగింది. అందులో భాగంగా జనవరి, 2024 నుండి ఈ రోజు వరకు వివిధ సందర్భాలలో జరిగిన ఎదురు కాల్పులలో 18 మంది సాయుధ మావోయిస్టులు, వారిలో ముగ్గురు (03) రాష్ట్ర కమిటీ సభ్యులు చనిపోవడం జరిగింది. జనవరి, 2025 నుండి నేటి వరకు వివిధస్థాయిలలో పని చేస్తున్న 12 మంది మావోయిస్టులను అరెస్ట్ చేయడం జరిగింది. ఒక (01) రాష్ట్ర కమిటీ సభ్యురాలితో పాటు మొత్తం 250 మంది మావోయిస్టులు స్వచ్ఛందంగా పోలీసుల ఎదుట లొంగిపోయి, జనజీవన స్రవంతిలో కలవడం జరిగింది. భారత దేశంలోనే అత్యుత్తమమైన సరెండర్ పాలసీని తెలంగాణా రాష్ట్రంలో అమలు చేయడం జరుగుతున్నది. అందులో భాగంగా లొంగిపోయిన నక్సలైట్లకు, వారి పునరావాసం కొరకు ఈ క్రింది సదుపాయాలు కల్పించడం జరుగుతున్నది. 1) వారి మీద ప్రకటించబడి ఉన్న రివార్డు డబ్బులను వారు లొంగిపోయిన 24 గంటలలోపు బ్యాంకు డిడి రూపంలో అందచేయడం జరుగుతున్నది. 2) వారికి ఆరోగ్యపరంగా సమస్యలున్నట్లైతే, తగు వైద్య చికిత్స చేయించి, నయం చేయించడం జరుగుతున్నది. 3) వారి యొక్క పునరావాసానికి తగువిధంగా ప్రభుత్వం నుండి సహాయం, తోడ్పాటును అందచేసి, పునరావాసం కల్పించడం జరుగుతున్నది. 4) వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి పునరావాసం, ఇతర బాగోగులను చూసుకుంటూ, వారికి అండగా ఉండటం జరుగుతున్నది. అజ్ఞాతంలో ఉన్న నాయకత్వం స్థాయిలోని మావోయిస్టు క్యాడర్ లలో చాలా మంది వృద్ధాప్య, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లుగా తెలుస్తున్నది. మావోయిస్టులను జనజీవన స్రవంతిలో కలవమంటూ విజ్ఞప్తి చేస్తూ వివిధ పద్ధతులు మరియు మాధ్యమాల ద్వారా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులకు సమాచారం అందించడం జరుగుతున్నది. ఈ సందర్భంగా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులకు, వారి కుటుంబ సభ్యులు, బంధు, మిత్రులకు తెలంగాణ పోలీసు శాఖ చేస్తున్న విజ్ఞప్తి: అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు బయటికి వచ్చి, జనజీవన స్రవంతిలో కలవడానికి ముందుకు వస్తే, వారు ఏ ప్రాంతంలో ఉన్నప్పటికీ, వారు క్షేమంగా బయటికి వచ్చి జనజీవన స్రవంతిలో కలవడానికి కావాల్సిన తగు ఏర్పాట్లు చేయడంతో పాటుగా, సరెండర్ పాలసీలో భాగంగా తక్షణమే వారికి పునరావాసాన్ని తెలంగాణ పోలీస్ శాఖ కల్పిస్తుంది.

## దాడులకు పాల్పడ్డ ఉగ్రవాదుల్ని కఠినంగా శిక్షించి,బాధితులకు న్యాయం చేయాలి

**కోరుట్ల ఏప్రిల్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):**జమ్మూ కాశ్మీర్ లోని పర్యాటకులపై ఉగ్రదాడి కి నిరసనగా మెట్ పల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు గురువారం విధు లకు దూరంగా ఉన్నారు. న్యాయ స్థానం ప్రధాన ద్వారం వద్ద నిరసన చేపట్టి ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదలు చేపట్టారు.ఈ సంద ర్భంగా అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి మాట్లాడుతూ దాడులకు పా ల్పడ్డ ఉగ్రవాదుల్ని కఠినంగా శిక్షిం చి బాధితులకు న్యాయం చేయా లని డిమాండ్ చేసారు.ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పున రావృతం కాకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకువాల్సిన అవసరం ఉందన్నారు.అనంతరం మరణిం చిన పర్యాటకుల ఆత్మకు శాంతి చే కూరాలని కోరుతూ రెండు నిమి షాలు మౌనం పాటించారు. ప్రధాన కార్యదర్శి ప సునూరి శ్రీనివాస్,ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, జాయింట్ కార్య దర్శి గజేల్లి రాందాస్,క్యాసియర్ ప డిగేల శ్రీనివాస్,ఎజిపి అబ్దుల్ హాఫీ జ్, సీనియర్ న్యాయవాదులు రా జ్ మహ్మద్,జిల్లా వెంకటేశ్వర్లు, వ డ్డేపల్లి శ్రీనివాసన్,బోడ లక్ష్మణ్, బ ద్దం లక్ష్మారెడ్డి గడ్డం శంకర్ రెడ్డి, పు ప్పాల భానుమూర్తి,ఎలాల మధు సూదన్ రెడ్డి,ఒజ్జెల శ్రీనివాస్, బ క్కూరి రమేష్, చిప్ప జనార్ధన్, రా జేష్ శెట్టి, బర్ల సంతోష్, మగ్గిడి హ రిభూషన్,మన్నె గంగాధర్, గురిజె లా గోపి, కోలా అశోక్, గజభీం కార్ వెంకటేష్, సామ అనిరుద్, చింత కుంట శంకర్, నీరటి రమణ,వంగ వేణు, కోటగిరి చైతన్య, బత్తుల న వీన్, మోరపు చిరంజీవి పాల్గొన్నారు

## ఉపాధి కూలీలకు వసతులు ఏవి, ఎండలోనే కూలీలు పని చేయాలా...?

**● కనీసం అవసరాలు కల్పించండి, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు**

**గద్వాల,ఏప్రిల్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల ఉపాధి హామీ కూలీలకు కనీస వసతులు కరువయ్యాయని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు అన్నారు.గురువారం ఇటిక్యాల మండల పరిధిలోని మొగలి రావుల చెరువు సమీపంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కార్మికులను ఆయన కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఉపాధి కూలీ పని చేసే కార్మికులకు కనీసం తాగునీటి సౌకర్యం కూడా లేదన్నారు.తీవ్రతరమైన ఎండల నేపథ్యంలో నీడను ఇచ్చే పరదాలు కూడా లేవన్నారు.కార్మికులకు ఆకస్మికంగా గాయాలైనప్పుడు ఉపయోగించే ప్రథమ చికిత్స కేంద్రం కూడా లేదని ఆయన అన్నారు.కార్మికులు వడదెబ్బకు గురికాకుండా, వడదెబ్బకు గురైనప్పుడు పంపిణీ చేసే ఓఆర్ఎస్ ప్యాకెట్లు కూడా లేవన్నారు.కనీస అవసరాలైన ప్రథమ చికిత్స కేంద్రం,ఓఆర్ఎస్ ప్యాకెట్లు,తాగునీటి సౌకర్యం, నీడనిచ్చే పరదాలు లేవని కూలీలు తమకు విన్నవించారని అన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ఉపాధి హామీ కూలీలకు కనీస అవసరాలను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**వనపర్తి,ఏప్రిల్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** పెబ్బేరు మండలం యాపర్ల గ్రామానికి చెందిన శ్రీమతి లొంక గంగావతి, వెంకట్రాం రెడ్డి కుమారుడు అభిలాష్ రెడ్డి వివాహానికి గురువారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన వధూవరుల తోపాటు కుటుంబ సభ్యులతో ఫోటోలు దిగుతూ కాసేపు సందడి చేశారు కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి యాపర్ల రాంరెడ్డి, రంజిత్, మహేశ్వర్ రెడ్డి, మధుసూదన్ గౌడ్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ పథకం విప్లవాత్మకం..

**● పేదల ప్రజల కడుపు నింపేందుకే సన్న బియ్యం పంపిణీ అమలు ● సన్నాల సాగుకు రైతులకు అత్యధిక ప్రోత్సాహం ● సన్న బియ్యం పథకాన్ని పేదలంతా వినియోగించుకోవాలి ● సన్న బియ్యం లబ్ధిదారు ఇంట్లో భోజనం చేసిన ఎమ్మెల్యే కడియం, జిల్లా కలెక్టర్ ● ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే, కలెక్టర్**

**హనుమకొండ, ఏప్రిల్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):**దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ పథకం తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడం విప్లవాత్మకమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు అన్నారు. జఫర్ గడ్ మండలం రేగడి తండాలో సన్న బియ్యం లబ్దిదారు భూక్య కిషన్ నాయక్ ఇంట్లో సన్న బియ్యంతో వండిన అన్నంతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా వారి కుటుంబ సభ్యులతో కలిసి సహ పంక్తి భోజనం చేశారు. అనంతరం ఏబీ తండాలో మార్చి 16న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన ఇందిరమ్మ ఇళ్ల శిలాఫలకాన్ని జిల్లా కలెక్టర్ గారితో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శ్రీమంతులు తినే సన్న బియ్యాన్ని పేదలకు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందని, వినూత్న ఆలోచనతో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని అమలు చేసి పేద ప్రజల మనసును దోచుకున్నారని వెల్లడించారు. సన్న బియ్యం పంపిణీతో 80 శాతానికి పైగా



బడుగు బలహీన వర్గాల ప్రజలు ప్రయోజనం పొందుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకం పేదవాడి ఆత్మగౌరవ పథకమని తెలిపారు. దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకమని కొనియాడారు. ఏ రాష్ట్రంలోనూ సన్న బియ్యం పంపిణీ చేయడం లేదని, ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ప్రభుత్వం సన్నబియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నదని ప్రజలంతా ఈ సన్నబియాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వం సన్న రకం వరి ధాన్యం ఎక్కువగా సాగయ్యేలా ప్రోత్సహిస్తుందని, రైతులు ఈ సాగుపై ఎక్కువగా దృష్టి సారించాలని అన్నారు. సన్న రకం పండించిన వారికి మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ. 500 బోనస్ ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. రాష్ట్రంలో పేద ప్రజల స్వంత ఇంటి కల ఇందిరమ్మ రాజ్యంలోనే సాకారం అవుతోందని అన్నారు. జఫర్ గడ్ మండలంలో ఏబీ తండా గ్రామాన్ని పైలెట్ గ్రామంగా ఎంపిక చేయడం ద్వారా ఏబీ తండా గ్రామం మాడల్ విలేజ్ గా మారాబోతుందని తెలిపారు. నియోజకవర్గంలో మండలానికి ఒక గ్రామం చొప్పున పైలెట్ ప్రాజెక్టు గా ప్రత్యేక ప్రేమతో ఏబీ తండా గ్రామాన్ని ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. అందుకే గ్రామంలోని అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు, ఆత్మీయ





భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని వెల్లడించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులు వెంటనే పనులు ప్రారంభించాలని సూచించారు. 500 నుండి 550అడుగుల లోపు ఇంటి నిర్మాణం ఉండాలని, ఇంటి విస్తీర్ణం ఎక్కువగా ఉంటే బిల్లు మంజూరు కావడంలో ఇబ్బంది ఏర్పడుతుందని తెలిపారు. కావున అధికారులు సూచించిన కొలతలలో ఇంటి నిర్మాణం చేసుకోవాలని పేర్కొన్నారు. ఒక పక్క రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ కూడా పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తూ ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై మీ అందరి ఆశీస్సులు, దీవెనలు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో, తహసీల్దార్, ఎంపిడివో, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సామాన్య ప్రజలకు అందుబాటులో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం

**● దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టీ అమలు చేస్తూ ఆదర్శంగా నిలిచింది. ● రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వ అనేక కార్యక్రమాలు చేపట్టింది, భూ సమస్యల పరిష్కారానికి “భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం - 2025”, ● అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ● ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్**

**డోర్నకల్ ఏప్రిల్ 24 (పీసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి - చట్టం 25, అవగాహన సదస్సు గురువారం డోర్నకర్ మండల కేంద్రం, గోళ్ళచర్ల విజయ గార్డెన్ లో ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) కె.వీరబ్రహ్మంచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించి, పిపిటి, చదివి రైతులకు భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం అంశాలపై అవహన కల్పించారు, ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మాట్లాడుతూరైతు సంక్షేమం కోసం రైతు భరోసా, రుణా మాఫీ, భూ భారతీ చట్టం, మహిళాలకు ఉచిత బస్సు ప్రయాణం, యువతకు స్వయం ఉపాధి ఆర్థిక అభివృద్ధి కోసం రాజీవ్ యువ వికాసం పథకం, అమలు, అర్హులైన ప్రతి పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు, సన్న బియ్యం పథకం, బోనస్ పథకం, దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు, నూతన ఆర్ఓఆర్ చట్టం ద్వారా పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని,రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని స్పష్టం చేశారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్









నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని గుర్తు చేశారు.అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు.గ్రామాలలో సర్వే చేసి, హద్దులు, నక్ష సిద్ధం చేయాలని సూచించారు.రైతులు, ప్రజలు చెరువు పూడిక తీతలు, చేపట్టి చెరువుల అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవలన్నారు, గ్రామాలలో మొక్కలు నాటాలన్నారు,రైతులు ఆధునిక పంటల పై మొగ్గు చూపాలన్నారు, ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలు చేర్పాలని సూచించారు, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం ప్రకారం దరఖాస్తు చేసుకున్న వారికి న్యాయమైన సేవలు, అందుతాయని, ఈ చట్టం ముఖ్యంగా విప్లవంతత్వం మైంది.గత ధరణిలో రెవిన్యూ అధికారులకు ఎలాంటి అధికారాలు లేవని అన్నారు,ప్రస్తుతం చట్టంలో అనేక సౌకర్యాలు కల్పించడం జరిగిందని, తద్వారా రైతులకు సులభతరమైన న్యాయమైన విస్తృత స్థాయిలో సహాయం అందుతుందన్నారు, క్షేత్రస్థాయిలో భూ సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది.అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి, మాట్లాడుతూ నూతన చట్టంపై రైతులకు సవివరంగా తెలియజేశారు, ఈ రెవెన్యూ సదస్సులో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, ఏడి సర్వే ల్యాండ్ ఏ.నరసింహమూర్తి, స్థానిక తహసిల్దార్ కృష్ణవేణి, ఎంపిడిఓ శ్రీనివాస్ ,సంబంధిత అధికారులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



## హెడ్ కానిస్టేబుల్స్ అధికారులతో జిల్లా ఎస్పీ సమావేశం

**జోగులాంబ ఏప్రిల్24(పీసీడబ్ల్యూ న్యూస్):** జిల్లాలోని పోలీస్ స్టేషన్ లలో వివిధ విభాగాలలో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్స్ అధికారులతో గురువారం జిల్లా ఎస్పీ.టి.శ్రీనివాస రావు గ్రీవెన్స్ హాల్ నందు సమావేశమై తగు సూచనలు చేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.పోలీస్ స్టేషన్ నిర్వహణలో హెడ్ కానిస్టేబుల్స్ ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని,పోలీస్ వ్యవస్థలో గతంలో కంటే సాంకేతిక పరిజ్ఞానం చాలా పెరిగిందని,సిసి.టిఎన్ఎస్, పై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని అన్నారు.పోలీస్ స్టేషన్ లలో ఎవరెవరు ఏ,ఏ విధులు నిర్వహిస్తున్నారో అడిగి తెలుసుకు న్నారు. సెక్షన్ ఇంచార్జితో పాటు కేసుల ఇన్వెస్టిగేషన్ లో అవగా హన మరింత పెంచుకోవాలని అన్నారు.కోర్టు డ్యూటీ అధికా రులతో రోజు వారి కోర్టు కేసుల వివరాలు,ట్రయల్స్, సమ్మా న్స్ వివరాలు తెలుసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి పిర్యాదు దారుడికి చట్ట ప్రకారం న్యాయం చెయ్యాలని,గస్తీ డ్యూటీ వారిని రాత్రి వేళల్లో నేరాలు జరగకుండా బ్రీఫింగ్ చేసి సరైనా విధంగా జరిగేలా చూడాలని అన్నారు.పోలీస్ స్టేషన్ ఫంక్షనింగ్ ఇంప్రూవ్ అయ్యేలా ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సీసీ ఎస్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి,జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ల నుండి వచ్చిన హెడ్ కానిస్టేబుల్స్,వివిధ విభాగాల హెడ్ కానిస్టేబుల్స్,పాల్గొన్నారు.

## వరి గడ్డితో వెళుతున్న ట్రాక్టర్ తగిలి క్రిందపడిన విగ్రహం

**- గతంలో కూడా అనేక సందర్భాలలో వరి గడ్డి ట్రాక్టర్లతో క్రింద పడిన విగ్రహాలు**

**- సంబంధిత శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్న పట్టణ ప్రజలు**



**జోగులాంబ ఏప్రిల్24(పీసీడబ్ల్యూ న్యూస్):**జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని రాజీవ్ మార్గ్ లో వాహీద్ మొబైల్ షాప్ ముందు వరిగడ్డితో వెళుతున్న ట్రాక్టర్ విగ్రహానికి తగిలి పూర్తిగా కింద పడడం జరిగింది.వరిగడ్డి ట్రాక్టర్లు ఎక్కువ మొత్తంలో వరిగడ్డిని తీసుకురావడంతో ఈ వాహనాలు పట్టణంలో రావడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.వరి గడ్డి ట్రాక్టర్ల వల్ల గతంలో మరియు నేటికి వరిగడ్డి ట్రాక్టర్ విగ్రహానికి తగిలి దిమ్మే విరిగి విగ్రహం కూలి పడడం జరిగింది.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధిక లోడుతో వస్తున్న వరి గడ్డి ట్రాక్టర్లను ఔటర్ రింగ్ రోడ్డు వైపు దారి మళ్లించి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు సంబంధిత శాఖ అధికారులకు కోరుతున్నారు. మున్సిపల్ అధికారుల స్పందించి అట్టి విగ్రహాన్ని సరి చేయాల్సిందిగా కోరుతున్నారు.

## చలో వరంగల్ సభకు వచ్చే కార్యకర్తలకు భోజనం ఏర్పాటు కోసం స్థలం పరిశీలన

**జోగులాంబ ఏప్రిల్24(పీసీడబ్ల్యూ న్యూస్):**గద్వాల నియోజక వర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు ఈ నెల 27వ తేదీన వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు గద్వాల నియోజకవర్గం నుంచి వచ్చే నాయకులు, కార్యకర్తలకు లిభోజనం ఏర్పాటు కోసం స్థలాన్ని పాలమాకుల బైపాస్ దగ్గర చిన్న జీయర్ స్వామి ఆశ్రమం ఎదురుగా,ఉన్న స్థలాన్ని పార్టీ నాయకులతో కలిసి,తనే స్వయంగా వెళ్ళి పరిశీలించారు.ఈ సందర్భంగా సభ రోజు అక్కడకు చేరుకునే కార్యకర్తలకు ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం మరియు ఇబ్బంది లేకుండా చూడాలని పార్టీ నాయకులు సూచించారు.వీరితో పాటు,చక్రిదర్ రావు,పాతపాలెం శ్రీనివాస్ గౌడ్,మోనేష్,వెంకటేష్ నాయుడు,రాజు నాయుడు,రాయపురం వీరేష్,శ్రీ రాములు,మరియు తదితరులు ఉన్నారు.



# వక్ఫ్ సవరణ చట్టంతో పేద మధ్యతరగతి ముస్లిం సమాజానికి ఎంతో మేలు...

**● వక్ఫ్ ఆస్తులను,సొమ్మును ఇన్నేళ్లు అనుభవించిన వాళ్లకే సవరణ చట్టం మింగుడు పడడం లేదు...**

**● ముస్లింల సంక్షేమం, అభివృద్ధి, ప్రయోజనాల కోసమే మోదీ ప్రభుత్వం వక్ఫ్ బోర్డులో సవరణలు చేపట్టింది.. ● 8లక్షల ఎకరాలకు పైగా వక్ఫ్ ఆస్తులు కలిగిన బోర్డు ఇన్నేళ్లు ఎవరి ప్రయోజనాల కోసం పనిచేసిందనే విషయాన్ని గ్రహించాలి..**

**● బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిషోర్ రెడ్డి...**









**కరీంనగర్,ఏప్రిల్24(పీసీడబ్ల్యూ న్యూస్):** వక్ఫ్ నిబంధనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని మెరుగుపరచడానికి, పేద మధ్యతరగతి ముస్లింల ప్రయోజనాలు, సంక్షేమం అభివృద్ధి కోసం మోడీ ప్రభుత్వం వక్ఫ్ పై సవరణ లు చేపట్టిందని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిషోర్ రెడ్డి తెలిపారు. బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అధ్యక్షతన గురువారం రోజున కరీంనగర్లోని పార్లమెంట్ కార్యాలయంలో వక్ఫ్ చట్ట సవరణ - 2025 జన జాగరణ అభియాన్ కరీంనగర్ జిల్లా కార్యశాల ప్రోగ్రాం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా వక్తగా హాజరైన బిజెపి ఆయన మాట్లాడుతూ వక్ఫ్ అనేది ఇస్లామిక్ చట్ట ప్రకారం ఇవ్వబడిన తిరిగి ఇవ్వలేని దాతృత్వ నిధి అన్నారు. భారతదేశంలో 1996 నుండి వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చిందని తెలిపారు. 2018 కేంద్రీయ వక్ఫ్ పరిషత్ నివేదిక ప్రకారం భారత్లో 10 లక్షల కోట్లకు పైగా అంచనా విలువ కలిగిన ఎనిమిది లక్షల ఎకరాలకు పైగా వక్ఫ్ కు ఆస్తులు ఉన్నాయని తెలిపారు. అయితే వక్ఫ్ యొక్క పాలన వ్యవస్థ బలహీనంగా ఉండి, బోర్డులో ఎవరు ఎవరికి జవాబు దారి గా ఉండడం లేదని, ఆ కారణం చేతనే మోడీ ప్రభుత్వం వక్ఫ్ వ్యవస్థను క్రమబద్ధీకరించడానికి వీలుగా వక్ఫ్(సవరణ) చట్టం-2025ను ప్రవేశపెట్టిందన్నారు. ప్రధానంగా వక్ఫ్ పెద్ద మొత్తంలో ఆస్తులు కలిగి ఉన్న ముస్లిం సమాజ ప్రయోజనాలు,సంక్షేమం అభివృద్ధి కోసం వక్ఫ్ పనిచేసిన దాఖలాలు ఏమీ లేవని, ముస్లిం సమాజాన్ని దోచుకుందని ఆరోపించారు. ముస్లిం ప్రజా సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన వక్ఫ్ భారత్లో అన్నింటికన్నా పెద్ద స్కామ్ గా తయారైందన్నారు. లక్షల కోట్ల ఆస్తులు కలిగి ఉన్న వక్ఫ్ ముస్లిం సమాజ సంక్షేమ, అభివృద్ధి కోసం ఏనాడు ఆలోచన చేయలేదన్నారు. ఈరోజుకి 31 శాతం ముస్లింలు దారిద్ర్యరేఖకు దిగువనే జీవితాలను గడుపుతున్నారని, వారికి చేయూతనివ్వాలనే ఆలోచన వక్ఫ్ ఏనాడూ చేయలేదన్నారు. ప్రధానంగా వక్ఫ్ భూములలో షాపింగ్ మాల్స్, హెూటల్లు, వ్యాపార భవనాలు విలసిల్లుతున్నాయి కానీ పేద ముస్లింలకి ఇప్పటికీ ఏ విధమైన ప్రయోజనం చేకూరలేదన్నారు. 80 శాతం వక్ఫ్ భూములు అవినీతి, అక్రమ కబ్జాలకు గురయ్యాని పేర్కొన్నారు. ముస్లిం వర్గాల సేవ కోసం ఉద్దేశించిన వక్ఫ్ భూమి కొంతమంది వ్యక్తులకు రియల్ ఎస్టేట్ వ్యాపార సామ్రాజ్యంగా మారిందన్నారు.2018 లో కేంద్ర వక్ఫ్ పరిషత్ వెలువరించిన నివేదికలో వక్ఫ్ బోర్డులో ఏలాంటి పారదర్శకత లేదని, అవినీతి పతాకాస్థాయిలో ఉందని పేర్కొన్న విషయాన్ని ఆయనఈ సందర్భంగా గుర్తు చేశారు.2006 సచార్ కమిటీ నివేదిక ప్రకారం విద్య, ఉద్యోగం, ప్రభుత్వ సేవల పరంగా ముస్లింల పరిస్థితి దళితుల కన్నా అద్వాన స్థితిలో ఉందని, ఈ పరిస్థితిని మెరుగుపరచకపోతే ఎవరి సంక్షేమం కోసం చట్టం తయారు చేయబడిందో ఆ చట్టం ద్వారానే దోపిడి గురయ్యే అవకాశం ఉందన్నారు.వక్ఫ్ స్కాలర్షిప్ నిధులు నకిలీ లబ్ధిదారుల పేరుతో దోపిడీకి గురయ్యాయని, దీంతో అసలైన పేద ముస్లిం విద్యార్థులు చదువుకునే అవకాశం కోల్పోయారని తెలిపారు. ప్రస్తుతం 70 శాతం వక్ఫ్ ఆస్తులు ఆక్రమణలకు గురయ్యాయని, మిగిలిన ఆస్తులు,మాల్స్, హెూటల్లు, పరిశ్రమలకు నామమాత్రపు లీజుకు కట్టబెట్టారన్నారు. గత వక్ఫ్ బోర్డులో ఉన్న లోపాలను సరి చేస్తూ మోడీ ప్రభుత్వం చట్టంలో సవరణలు చేపట్టిందన్నారు. అయితే ఇన్నాళ్లు వక్ఫ్ ఆస్తులను దోచుకున్నోళ్లకు, సొమ్మును అనుభవించిన కొంతమందికి సవరణ చట్టం మింగుడు పడడం లేదని తెలిపారు. వక్ఫ్ సవరణ చట్టం పేద ముస్లిం సమాజ ప్రయోజనాలు సంక్షేమ అభివృద్ధి కోసమేననే విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించి, మోడీ ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగా డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ముస్లింల ప్రయోజనాలు సంక్షేమం అభివృద్ధి కోసం ఏనాడూ ఆలోచన చేయని ఓవైసీ , నేడు వక్ఫ్ సవరణ చట్టంపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఓవైసీ ముస్లిం సమాజాన్ని పక్కదారి పట్టించడానికి ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు.ఇట్టి ప్రోగ్రాంలో మాజీ మేయర్ సునీల్ రావు, బిజెపి రాష్ట్ర మహిళా నాయకురాలు సుంకర మౌనిక , నిర్మల దేవి , మాజీ డిప్యూటీ మేయర్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగుగ్గిలపు రమేష్, కోమల ఆంజనేయులు , కన్నబోయిన ఓదెలు, వాసాల రమేష్, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి, సాయిని మల్లేశం, మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ , ఎస్సీ మోర్చా అధ్యక్షులు సోమిడి వేణు ప్రసాద్ , మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ, సిద్దిపేట జిల్లా మాజీ అధ్యక్షులు మోహన్ రెడ్డి, పుప్పాల రఘు, ఎన్నం ప్రకాష్, బల్బీర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినికి బ్యాగ్ అందజేసిన తొర్రూర్ ఆర్టీసీ అధికారులు

**● ఆర్టీసీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థిని ● విద్యార్థినికి సహాయ సహకారాలు అందించిన ఎస్, టి,ఐ,రజిత రెడ్డి**

**● సూర్యాపేట డ్రైవర్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన విద్యార్థిని తల్లిదండ్రులు**

**తొర్రూరు ప్రతినిధి, ఏప్రిల్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం అనగానే ఆనందం వెల్లి విరుస్తుంది మహిళల్లో అదే ప్రయాణం వారి పీకలదాకా వస్తుందని అనుకోవటం లేదు?బస్సులోకి వెళ్లే ముందు పురుషులకు ఎలాంటి అవకాశం ఇవ్వకుండా మా కొరకే ప్రభుత్వం ఉచిత ప్రయాణానికి బస్సు ఇచ్చినాట్లుగా ఫీల్ అవుతూ అవసరం లేకున్నా ప్రయాణాలు చేస్తున్నారు?. అవసరం ఉన్న మహిళలకు వారి ప్రయాణంలో చుక్కలు చూపిస్తున్నారని మహిళలకు మహిళలే శత్రువుగా ప్రయాణంలో ఇష్ట రాజ్యాంగ ఎటు వెళుతున్నాం, ఎందుకు వెళు తున్నావ్, ఎలా వెళుతున్నాం, చేతిలో బ్యాగు, జేబులో ఆధార్ కార్డు ఇవి ఉంటే చాలు అంటున్నారు మహిళలు కొందరు?. అసలు విషయానికి వస్తే సూర్యాపేట కు చెందిన బీటెక్ చదివే ఒక విద్యార్థిని సూర్యాపేట డిపో ఎక్స్ప్రెస్ బస్సు ఏటూరు నాగారం వెళ్తుంది. ఆ విద్యార్థిని సూర్యాపేటలో ఎక్కిహన్మకొండ వరకు టికెట్ తీసుకుని అందులో ప్రయాణం చేస్తూ చేతిలో ఉండాల్సిన సెల్ ఫోన్, కండక్టర్ వద్ద తీసుకున్న టికెట్ బ్యాగులో పెట్టి నిర్లక్ష్యంగా ప్రయాణం చేస్తూ తొర్రూర్ బస్టాండ్ కు చేరుకుంది. తొర్రూర్ లో వాష్ రూమ్ కి వెళ్ళిన విద్యార్థిని తిరిగి వచ్చేవరకు బస్సు కాస్త వెళ్ళిపోయింది. ఏమి చేయాలో తెలియక విద్యార్థిని కంట్రోలర్ రూమ్ లో ఫిర్యాదు చేసింది.ఆ విద్యార్థిని అక్కడ ఉన్న అధికారులు విషయాన్ని తెలుసుకునేందుకు ప్రయత్నం చేయగా వాష్ రూమ్ కి వెళ్లే విషయాన్ని ఎవరికీ చెప్పలేదు అని పేర్కొన్నది. వెంటనే అక్కడున్న అధికారులు స్పందించి బస్సు కండక్టర్ కు ఫోన్ చేయగా సెల్ ఫోన్ స్విచ్ ఆఫ్ ఇది మన ఆర్టీసీలో ఉన్న కండక్టర్ల పనితీరు?. మహబూబాబాద్ జిల్లా టిజిఎస్ ఆర్టీసీ బస్టాండ్ తోరూర్ జరిగిన సంఘటన. అదే సమయానికి టీజీఎస్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలోకి ఎస్ టి ఐ రజిత రెడ్డి రావటం జరిగింది జరిగిన విషయాన్ని తెలుసుకున్న అధికారిని వెంటనే సూర్యాపేట డిపో వారికి సమాచారాన్ని అందించి డ్రైవర్ సెల్ ఫోన్ నెంబర్ తీసుకొని వారికి విషయాన్ని వెల్లడించి ఆ బ్యాగ్ ను వరంగల్ ఆర్టీసీ కంట్రోల్ రూమ్ లో భద్రపరిచే విధంగా ఏర్పాటు చేశారు. సదరు విద్యార్థిని చేతిలో డబ్బులు లేకపోవడంతో ఎస్ టి ఐ రజిత రెడ్డి హనుమకొండకు వెళ్తున్న బస్సులో 100 రూపాయలు టికెట్ తీసుకొని అమ్మాయికి ఇచ్చి వరంగల్ కు పంపించారు. ఈ కార్యక్రమంలో బస్ స్టేషన్ మేనేజర్ మల్లికార్జున్, కంట్రోలర్ సోమన్న, మరో డ్రైవర్ యాకూబు రెడ్డి బస్సులో ఉన్న బ్యాగును విద్యార్థినికి అందజేసేందుకు ఎవరి ప్రయత్నం వారు చేశారు. విద్యార్థినికి పూర్తి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్క




అధికారికి కృతజ్ఞతలు తెలిపారు ఆ విద్యార్థిని. విషయం తెలుసు కున్న అమ్మాయి తల్లిదండ్రులు విధి నిర్వహణలో ఉన్నప్పటికీ కూడా విద్యార్థిని పట్ల తీసుకున్న శ్రమకు వారు ప్రత్యేక ధన్యవాదా లు తెలిపారు. అధికారుల ఫోన్ కు స్పందించి సూర్యా పేట డిపో బస్సు డ్రైవర్ ఆ బ్యాగులు భద్రపరిచి వరంగల్ బస్టాండ్ కంట్రోలర్ రూమ్ లో ఇవ్వడం జరిగింది. ప్రయాణికులు కూడా బస్సు డ్రైవర్ కు, అలాగే అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## భూ భారతి చట్టం రైతుకు వరం : ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ :ఏప్రిల్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** భూ భారతి చట్టం రైతుకు వరం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. హన్వాడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన భూ భారతి అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వం హయాంలో ఉన్న ధరణి వల్ల కుటుంబ సభ్యుల మధ్య చిచ్చు పెట్టింది అని ఆయన మండిపడ్డారు. గ్రామీణ ప్రాంత రైతులకు ఈ భూ భారతి చట్టం ఉపయోగపడుతుంది అని ఆయన చెప్పారు. కొనుగోలు , దానం, తనఖా, బదిలీ, భాగపంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులో మార్పులు చేసి పట్టాదారు పుస్తకం జారీ చేస్తారని రిజిస్ట్రేషన్ మరియు మ్యుటేషన్ ఒకే రోజు జరిగిపోతుందని ఆయన తెలిపారు. గతంలో హక్కుల రికార్డులో తప్పుల సవరణకు అవకాశం ఉండేది కాదని కానీ భూభారతిలో తప్పుల సవరణకు రికార్డులలో అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ ప్రభుత్వం మీకోసం పనిచేస్తుందని, అందుకే హన్వాడ మండలం లో 1225 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగిందని, మండలంలో లో ఓల్టేజ్ సమస్య లేకుండా రెండు సబ్ స్టేషన్ లను రెండు నెలల లోగా పూర్తి చేస్తామన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతులకు రుణమాఫీ చేశామని,



ఆయన గుర్తు చేశారు. గతంలో గ్రామాల్లో ఉన్న విఆర్ఎ, వీఆర్వో వ్యవస్థ ను త్వరలో తీసుకురాబోతున్నాం అని తెలిపారు. అధికారు లు కానీ, ప్రజా ప్రతినిధులు కానీ ఎవరైనా పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేయాలని ఆయన సూచించారు. ఎవరైనా పేదవారి మధ్య విభేదాలు సృష్టిస్తే సహించమని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్న హన్వాడ మండలం లోని ఇబ్రహీంబాద్ గ్రామానికి చెందిన నలుగురు లబ్ధిదారులకు మహిళా సమైక్య ద్వారా ఒక్కరికి 50 వేల రూపాయల చెక్కు ను జిల్లా కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే అందజేశారు. హన్వాడ మండలానికి చెందిన 24 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అదనపు కలెక్టర్ మోహన్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, డిఆర్డీవో నర్సింహులు, ఆర్డీవో నవీన్, హన్వాడ మండల తహసిల్దార్ కిష్ట్యా నాయక్, ఎంపిడిఓ యశోద, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి. మహేందర్, నాయకులు కృష్ణయ్య యాదవ్, నవనీత, బుద్దారం సుధాకర్ రెడ్డి, యాదవ రెడ్డి, లింగం నాయక్, వెంకటయ్య ముదిరాజ్ పాల్గొన్నారు.

# తెలంగాణ ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ

**● ఈ హత్యాకాండలో చేతులు కలపకండి!: ఎన్ వేణుగోపాల్.... ● గౌరవనీయులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారూ**

**హైదరాబాదు ఏప్రిల్ 24 (పీసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** మన రాష్ట్రానికీ ఛత్తీస్ గడ్ రాష్ట్రానికీ సరిహద్దులలో, జయశంకర్ భూపాల్ పల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో, కర్రెగుట్టల ప్రాంతంలో ఇవాళ రేపట్లో ఒక భయానకమైన మారణకాండ జరగనున్నదని వార్తలు వస్తున్న పరిస్థితులలో, మీ తక్షణ స్పందన కోసం, తగిన చర్యల కోసం ఈ బహిరంగ లేఖ.మనుషుల ప్రాణాలు కాపాడడం ఎవరికైనా ఉత్కృష్టమైన బాధ్యత. అందులోనూ ప్రభుత్వాధికారం ఉన్నవారికి అది రాజ్యాంగబద్ధమైన విధ్యుక్త ధర్మం. ప్రస్తుతం జరగనున్న మారణకాండ కేంద్ర ప్రభుత్వం పదహారు నెలల కింద ప్రారంభించిన ఆపరేషన్ కగార్ అనే అంతిమ యుద్ధంలో భాగం గనుక, మీరు, మీ పార్టీ అనేక విషయాలలో కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తున్నారు గనుక ఈ మారణకాండకు మీరు సహకరించబోరని ఆశిస్తున్నాను. కళ్లముందర జరుగుతున్న హత్యాకాండలో చేతులు కలపకపోవడం, అధికారం, అవకాశం ఉంటే ఆ హత్యాకాండ జరగకుండా చూడడం ఎవరికైనా మానవీయమైన, సహజమైన కర్తవ్యం. కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన ఈ మారణకాండలో రాష్ట్ర ప్రభుత్వం కూడా చేతులు కలుపుతున్నదని, రాష్ట్ర పోలీసు బలగాలు, రాష్ట్రం వైపు నుంచి గ్రేహౌండ్స్ వంటి బలగాలు ముందుకు కదులుతున్నాయని వార్తలు వస్తున్న నేపథ్యంలో, రాష్ట్ర హోమ్ శాఖ కూడా మీ అధీనంలోనే ఉంది గనుక మన రాష్ట్రం వైపు నుంచి బలగాల కదలికలను తక్షణమే ఆపవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సందర్భంలో, ఈ హత్యాకాండ ఎందుకు జరుగుతున్నదో, దానిలో తెలంగాణ బిడ్డగా భాగం పంచుకోకపోవడం, దాన్ని అడ్డుకోవడం మీ బాధ్యత ఎలా అవుతుందో కొన్ని విషయాలు మీ దృష్టికి తేదలచాను. ఆపరేషన్ కగార్ ప్రారంభం నుంచే 'ఫలానా తేదీలోగా మావోయిస్టులను నిర్మూలిస్తాం', 'అంతం చేస్తాం', 'లేకుండా చేస్తాం', 'లేపేస్తాం' అనే లక్ష్యాన్ని కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా ప్రకటిస్తున్నారు. ఇలా కొన్ని సంస్థలను, ఆలోచనలను, కొందరు వ్యక్తులను చంపివేస్తాం అని హెచ్చరించడం అప్రజాస్వామికమైన వీథి రౌడీ ప్రలాపాల వ్యవహారమే తప్ప భిన్న ఆలోచనలకు, కార్యక్రమాలకు ఆస్కారం ఇచ్చే ప్రజాస్వామిక పద్ధతి కాదు. సంఘ్ పరివార్ భావజాలానికి చెందిన వ్యక్తిగా అమిత్ షా ఆ మాట అనవచ్చు గాని, ఒక ప్రజాస్వామిక రాజ్యాంగం మీద ప్రమాణం చేసి, దానికి అనుగుణంగా, విధేయంగా పాలన జరుపుతానని, దాన్ని పరిరక్షిస్తానని ప్రమాణం చేసి హోమ్ మంత్రి పదవీ బాధ్యతలు నిర్వహిస్తున్న వ్యక్తి అనగూడని మాట అది. రాజ్యాంగం గురించి కేంద్ర హోమ్ మంత్రి మరిచిపోయినప్పటికీ, రాజ్యాంగ పరిరక్షణే తమ ధ్యేయమని అంటున్న కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ సారథ్యంలో పనిచేసే రాజకీయ నాయకుడిగా, రాజ్యాంగ మీద ప్రమాణం చేసి రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న వ్యక్తిగా మీరు ఈ 'లేపేస్తాం, ముగిస్తాం, చంపేస్తాం' భాషను ఆమోదించగలరా స్పష్టం చేయాలి. మీరు ప్రమాణం చేసిన రాజ్యాంగంలో మిగిలిన విషయాలన్నీ పక్కన పెట్టి, అధికరణం 21 ని ఒకసారి చూడండి. "చట్టం నిర్దేశించిన పద్ధతిలో తప్ప మరొక రకంగా ఒక వ్యక్తి ప్రాణాన్నీ, భద్రతనూ రద్దు చేసే అధికారం" లేదని ఆ అధికరణం చెపుతుంది. చట్టం నిర్దేశించిన పద్ధతి అంటే ఎంత పెద్ద నేరానికైనా న్యాయస్థానాలలో విచారణ జరిపి, నిస్సందేహమైన సాక్ష్యాధారాలతో, సహేతుకమైన సందేహాలేవీ మిగలని స్థితిలో నేరం రుజువు చేసి, చట్టం నిర్దేశించిన శిక్ష విధించడం. కాని ఆపరేషన్ కగార్ కింద గత పదహారు నెలలలో రాజ్యాంగ వ్యతిరేకంగా, చట్ట వ్యతిరేకంగా కేంద్ర భద్రతా బలగాలు నాలుగు వందల మందికి పైగా ప్రాణాలు తీశాయి. ఆ నాలుగువందలకు పైగా హతులలో సాయుధ మావోయిస్టులు మాత్రమే కాదు, నిరాయుధులైన ఆదివాసులు, ఆరు నెలల పసిపాప, మూగ చెవిటి యువతి, పాఠశాల విద్యార్థులు కూడా ఉన్నారు. ఆ కేంద్ర భద్రతా బలగాలు ఇప్పుడు మన రాష్ట్ర సరిహద్దులలోని కర్రెగుట్ట అడవి ప్రాంతంలో కొన్ని వందల ప్రాణాలు తీయడానికి మోహరించి ఉన్నాయి. అలా హత్యాకాండకు మోహరించిన కేంద్ర బలగాలకు మన రాష్ట్ర బలగాలు సహకరించడమంటే మీ ప్రభుత్వం కూడా రాజ్యాంగ వ్యతిరేక చర్యకు పాల్పడడమే అవుతుంది. అంత మాత్రమే కాదు, రాజ్యాంగంలోని రాష్ట్రాల జాబితా ప్రకారం శాంతి భద్రతలు రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత. హోమ్ మంత్రిగా అది మీ బాధ్యత. ఇప్పుడు కేంద్ర బలగాలు మీ చేతి నుంచి ఆ అధికారాన్ని లాక్కోవడానికి ప్రయత్నించడం రాజ్యాంగ వ్యతిరేకం, రాష్ట్రాల హక్కులను కొల్లగొట్టడం, దేశపు సమాఖ్య స్వభావాన్ని ఉల్లంఘించడం. ఈ సందర్భంలో ఒక రాష్ట్ర ప్రభుత్వ నేతగా మీ హక్కులను నిర్ధారించుకోవడం, కేంద్ర ప్రభుత్వపు అనవసర జోక్యాన్ని, దురాక్రమణ స్వభావాన్ని అడ్డుకోవడం మీ బాధ్యత. అది మీ ఆత్మగౌరవానికి, తెలంగాణ ఆత్మగౌరవానికి సంబంధించిన విషయం. కేంద్ర ప్రభుత్వం మావోయిస్టుల మీద ప్రారంభించిన అంతిమ యుద్ధంలో భాగంగానే ఈ దాడులు జరుపుతున్నానని అంటున్నది గాని, వాస్తవంగా ఈ దాడి ఆ ప్రాంతంలోని లక్షలాది మంది ఆదివాసుల మీద జరుగుతున్నది. నిన్నా ఇవాళా కర్రెగుట్టల మీద దాడి కూడా మావోయిస్టులమీద ఎక్కుపెట్టినట్టు పైకి చెపుతున్నారు గాని, అటు ఛత్తీస్ గడ్ ఆదివాసుల మీద, ఇటు సరిహద్దు ఇవతల మన రాష్ట్ర ఆదివాసుల మీద దాడిగా సాగుతున్నది. ఆదివాసుల రక్షణ గురించి మన రాజ్యాంగ నిర్ణయ సభలో జరిగిన చర్చ, రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ఆదివాసులకు కల్పించిన ప్రత్యేక హక్కులు, అధికారాలు మీకు తెలుసు. ప్రస్తుత ఆపరేష కగార్ దాడి ఐదవ షెడ్యూల్ రక్షణలను కాలరాస్తున్నది. అలాగే పంచాయత్ ఎక్స్ టెన్షన్ టు షెడ్యూల్డ్ ఏరియాస్ చట్టం 1996, అటవీ హక్కుల చట్టం 2006 ఆదివాసుల జీవనానికి, భద్రతకు, సంస్కృతికి, రాజకీయాధికారానికి ఇచ్చిన రక్షణలను కూడా ఈ దాడి కాలరాస్తున్నది. ఆదివాసుల మీద కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ నాయకత్వంలోని ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గ దాడిలో, ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పాలిత రాష్ట్రంగా తెలంగాణ పాలు పంచుకోవడం మీ పార్టీ ప్రకటిస్తున్న ఆదర్శాలకు, వాగ్దానాలకు



భంగకరం. ఆదివాసుల మీద సాగుతున్న దాడిని తీవ్రంగా వ్యతిరేకించడం, ఆ దాడిలో పాల్గొనకుండా ఉండడం మీ బాధ్యత. ఇంతకూ ఆదివాసుల మీద, మావోయిస్టుల మీద కేంద్ర ప్రభుత్వం ముమ్మరంగా సాగిస్తున్న ఈ దాడికి మూల కారణం కూడా మీ దృష్టికి తేవాలి. దండకారణ్యంగా పిలవబడే ఈ ప్రాంతంలో అపారమైన ఖనిజ నిలువలున్నాయి. ఈ ఖనిజ నిలువలను విదేశీ, స్వదేశీ కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా అప్పగించే అభివృద్ధి నమూనాను కేంద్ర ప్రభుత్వం చేపట్టింది. తమ జల్ జంగల్ జమీన్ ఇజ్జత్ ల పరిరక్షణ కోసం ఆరాటపడుతున్న ఆదివాసులకూ ఈ అభివృద్ధి నమూనాకూ తీవ్రమైన ఘర్షణ సాగుతున్నది. ఆదివాసులకు మద్దతుగా నిలుస్తున్న మావోయిస్టులను నిర్మూలించి, ఆదివాసులను అక్కడి నుంచి వెళ్లగొట్టి, ఆ అడవినంతా కార్పొరేట్లకు ధారాదత్తం చేయాలని ప్రభుత్వ ప్రయత్నం. ఈ విధంగా కార్పొరేట్లకు అనుకూలమైన, ప్రజా వ్యతిరేకమైన అభివృద్ధి నమూనాను వ్యతిరేకిస్తామని మీ నాయకులు రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్ర సందర్భంగానూ, ఎన్నికల ప్రచారంలోనూ ఎన్నోసార్లు ప్రకటించారు. ఇప్పుడు ఖనిజ వనరులను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే లక్ష్యంతో సాగుతున్న ఆదివాసి హననంలో మీరు భాగం పంచుకోవడం, లేదా మౌనంగా ఉండడం పూర్తిగా అనుచితం. ఖనిజాల దోపిడీ మాత్రమే కాదు, ఈ క్రమంలో అటవీ వనరుల విధ్వంసం, పర్యావరణ విధ్వంసం కూడా పెద్ద ఎత్తున జరగనున్నది. మన గోదావరి పరీవాహక ప్రాంతంలోని అరణ్యాలలో జరగనున్న ఈ గనుల తవ్వకాలు, పర్యావరణ విధ్వంసం మన రాష్ట్రం మీద కూడా తీవ్రమైన ప్రతికూల ప్రభావాలు వేస్తాయి. ఒకవైపు మారణకాండ జరుపుతూనే ఛత్తీస్ గడ్ రాష్ట్ర ప్రభుత్వం మార్చ్ లో దాదాపు ఏడు వేల ఎకరాల అడవిలో నాలుగు ఇనుప ఖనిజం నిక్షేపాలను రెండు కార్పొరేట్ కంపెనీలకు అప్పగించింది. మన పొరుగు రాష్ట్రంలో జరుగుతున్న ఈ పర్యావరణ విధ్వంస కార్యక్రమాలు, వాటికి తోడుగా సాగుతున్న ఆపరేషన్ కగార్ హత్యాకాండను మన రాష్ట్రం తప్పనిసరిగా ఖండించవలసి ఉంది.ఈ రాజ్యాంగ, రాజకీయ, ఆర్థిక, పర్యావరణ కోణాలు అలా ఉంచి, ప్రతి ఒక్కరూ ఆలోచించవలసిన కనీస మానవతా దృష్టికోణం కూడా ఉంది. కొందరు మనుషులను ప్రత్యర్థులు చుట్టుముట్టి, వారిని మొత్తంగా హత్య చేయాలనే దృఢనిశ్చయాన్ని ప్రకటిస్తున్నప్పుడు, చక్రబంధంలో ఉన్నవారు గత్యంతరం లేక ఎదురుదాడి చేయవచ్చునని తెలిసినప్పుడు, చూసేవారు మౌనంగా ఉండడం ఎంతమాత్రం మానవీయం కాదు. ఏదో ఒక ప్రయత్నం చేసి, ఆ దాడినీ ఎదురుదాడినీ ఆపవలసి ఉంటుంది. రక్తపాతం జరగకుండా, ప్రాణహాని జరగకుండా చూడవలసి ఉంటుంది. అటువంటి క్లిష్ట సమయంలో ఎవరిది తప్పు, ఎవరిది ఒప్పు, ఎవరు ఎందుకు దాడి చేస్తున్నారు వంటి ప్రశ్నలు కూడా అవసరం లేదు. 'ఇరువైపులా ప్రాణహాని వద్దు' అనే ఏకైక ఆలోచనతో శాంతి ప్రయత్నాలు జరగాలి. మీరు అటువంటి ప్రయత్నం ప్రారంభిస్తే ఒక అర్థవంతమైన నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోతారు. 'భారత రిపబ్లిక్ తన బిడ్డలను తానే చంపుకుంటుందా' అని సుప్రీం కోర్టు 2011లో ఒక మావోయిస్టు నాయకుడి హత్య సందర్భంలో వేసిన ప్రశ్న మీరు విని ఉంటారు. ఆ ప్రశ్న స్ఫూర్తిని కొనసాగించి, ముందుకు తీసుకుపోయి జన హననాన్ని ఆపే బాధ్యత మీరు తీసుకోవాలని కోరుతున్నాను. అందులోనూ కర్రెగుట్టలలో చిక్కుబడిన, కేంద్ర బలగాల నిర్విచక్షణ దాడిలో ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉన్న మావోయిస్టులలో, ఆదివాసులలో ఎందరో తెలంగాణ బిడ్డలు కూడా ఉండి ఉంటారు. వారిని కాపాడడానికైనా తెలంగాణ ముఖ్యమంత్రిగా మీరు జోక్యం చేసుకోవలసి ఉంది. ఈ సందర్భంలోనే ఇరు పక్షాల మధ్య శాంతి చర్చలు జరగాలనే ప్రతిపాదనతో మన రాష్ట్రంలో జస్టిస్ చంద్ర కుమార్ నాయకత్వంలో జరుగుతున్న ప్రయత్నం, శాంతి చర్చల కమిటీ ఏర్పాటు, దానికి స్పందిస్తూ మావోయిస్టు పార్టీ గడిచిన మూడు వారాలలో మూడు లేఖలు విడుదల చేయడం మీ దృష్టికి వచ్చే ఉంటుంది. తాము కాల్పుల విరమణకు సిద్ధంగా ఉన్నామని, సానుకూల వాతావరణం ఏర్పడితే శాంతి చర్చలకు కూడా సిద్ధమేనని మావోయిస్టు పార్టీ నాయకులు ప్రకటించారు. మన రాష్ట్రంలోనే (ఉమ్మడి రాష్ట్రంలో) కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇరవై సంవత్సరాల కింద ప్రభుత్వానికీ, నక్సలైట్లకూ జరిగిన చరిత్రాత్మక చర్చల గురించి మీకు తెలుసు. ఇప్పుడు కూడా శాంతి చర్చల ప్రతిపాదనల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం నక్సలైట్లతో చర్చలు జరపాలని, ఉద్రిక్త, హింసాయుత వాతావరణంలో మార్పు తేవాలని, ప్రాణ నష్టాన్ని ఆపాలని భారత్ బచావో జరిపిన సభ రాష్ట్ర ప్రభుత్వానికి ఒక విజ్ఞప్తి చేసింది. ఇటువంటి సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వ బలగాలను దాడికి దిగకుండా తక్షణమే నిరోధించడం, కర్రెగుట్టలలో తెలంగాణ సరిహద్దు లోపల ఎవరైనా మావోయిస్టులు ఉంటే వారిపై కాల్పులు జరిపి చంపివేయకుండా (వారు ఇప్పటికే ఒకటికి రెండు సార్లు తాము కాల్పుల విరమణ పాటిస్తామని అన్నారు గనుక అటు నుంచి కాల్పులు ఉండకపోవచ్చు) అరెస్టు చేసి రాజ్యాంగబద్ధంగా వ్యవహరించడం, శాంతి చర్చలకు తలుపులు తెరవడం ప్రభుత్వాధినేతగా మీరు చేయగలిగిన, చేయవలసిన పనులు. కేంద్ర ప్రభుత్వ విధానాల మీద నిరంతరం విమర్శతో ఉన్న ప్రతిపక్ష ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్నప్పటికీ, మీరు విద్యార్థి దశలో సంఘ్ పరివార్ విద్యార్థి సంస్థలో ఉండినందువల్ల, మీ అధిష్టానానికన్న భిన్నంగా కేంద్ర ప్రభుత్వంతో మెత్తగా ఉంటున్నారని ఒక అపోహ మీ మీద ప్రచారంలో ఉంది. ఇప్పుడు ఈ కీలక సమస్యలో మీ జోక్యం, మీ సానుకూల వైఖరి ఆ అపోహను కూడా తొలగించగలుగుతుంది. తక్షణమే ఈ విషయాలు ఆలోచించాలని, సముచిత నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

---

# మట్టి అక్రమ రవాణపై చర్యలు శూన్యం....

**● అక్రమ తవ్వకాలపై అధికారులు నిజ నిర్ధారణ చేయాల్సిందే... ● చీకటి ఒప్పందాలలో కొంత మంది అధికారుల అండ దండలు.. ● అక్రమ మట్టితోవ్వకాలపై బిజెపి ఫైర్... ● జిల్లా ముఖ్య అధికారులకు, మండల తహశీల్దార్ కు మెమొరాండం ● బిజెపి మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్**



మండల తాసిల్దార్ కి మెమోరాండం ఇస్తున్న బిజెపి మండల కార్యదర్శి నాయిని శ్రీనివాస్, మండల నాయకులు, తుమ్మల శ్రీను

**బయ్యారం(క్రైమ్), ఏప్రిల్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలో గత రెండు సంవత్సరాలుగా సోలేం వారి కుంట నుండీ అక్రమంగా మట్టితవ్వకాలు నిర్వహిస్తూ కొంత మంది విలేకరుల ముసుగులో మట్టి,ఇసుక అక్రమ వ్యాపారం చేస్తూ లక్షలు గడిస్తున్నారు. గత కొన్ని రోజుల క్రితం బయ్యారం, కొరవి మండలాల సరిహద్దులో ఉన్న పాకాల ఏటి పరివాహక ప్రాంతంలో ఇసుక అక్రమ రవాణాపై వార్త చానలలో పత్రికలలో వచ్చిన కథనాలను సమీక్షించి ప్రత్యక్షంగా చూసి ఈ అక్రమ వ్యాపారానికి విలేకరుల కార్డు అడ్డుపెట్టుకొని కొంతమంది అధికారులను భయభ్రాంతులకు గురి చేస్తూ, కొంతమంది అధికారులతో లాలూచీ పడుతూ వ్యాపారమే ధ్యేయంగా మేక వన్నిన పులిలా దందా చేస్తున్న వారిపై నిజాలను బయటపెట్టిన వర్కింగ్ జర్నలిస్టులను పక్కన పెట్టి సంబంధిత అక్రమ ముసుగు విలేకర్లపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఈ అక్రమ వ్యాపారం సాగిస్తున్నారనీ బయ్యారం మండల బిజెపి నాయకులు నాయిని శ్రీనివాస్ ఆరోపించారు. బిజెపి మండల బృందం చోరీ జరిగిన ప్రదేశానికి వెళ్లి పరిశీలించి వారు మాట్లాడుతూ బుధవారం సోలం వారి కుంటలో రెవిన్యూ, మైనింగ్, ఇరిగేషన్, పోలీస్, రవాణా తదితర శాఖ అధికారుల అనుమతి లేకుండా మట్టి తవ్వాకాలకు ఉపయోగించిన జెసిబి (నెంబర్ టిఎస్ 04 ఎఫ్ జీ 9714) నెంబర్ గల వాహనాన్ని దానితో పాటు మట్టి తొలకానికి వినియోగించిన (టీఎస్-26-8872) నెంబర్ గల ట్రాక్టర్ ను సీజ్ చేసి మట్టి అక్రమదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం బయ్యారం మండల తహశీల్దార్ బి.విజయకు మరియు సంబంధిత శాఖ జిల్లా అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరంలో కూడా ఈ మట్టి మాఫియా దారుల ఆగడాలకు దామర చెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపిన ఆ గుంతల వల్ల జినక గౌతమ్ అనే 10 వ తరగతి చదువుకునే విద్యార్థి పడి మృతి చెందిన సంఘటన నిదర్శనమని,ఒక విద్యార్థి మరణానికి కారణమై, మరోవైపు ప్రభుత్వ ఆధాయానికి గండి కొట్టి, ప్రజా సొత్తును దోచుకుపోయే ఈ అక్రమదారులపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై ప్రభుత్వము, ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకోకపోతే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు తప్పవని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సాల్లేం వారి కుంటను పరిశీలించిన బిజెపి నాయకులు

---

# జాతీయ రహదారి నిర్మాణ పనులు సకాలంలో చేపట్టాలి

**మంథని:ఏప్రిల్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్,మంచిర్యాల జాతీయ రహదారి నిర్మాణ పనులను సకాలంలో చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామంలో జరుగుతున్న జాతీయ రహదారి సిఎన్ జి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో జాతీయ రహదారి నిర్మాణం పై సమీక్ష నిర్వహించారు. వరంగల్,మంచిర్యాల మధ్య నాలుగు వరుసల గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణం పనులు సకాలంలో చేపట్టి పూర్తి చేయాలని అన్నారు. జాతీయ రహదారికి సంబంధించి భూసేకరణ పనులు పూర్తి చేశామని,పెండింగ్ చెలింపులు ఎక్కడైనా ఉంటే వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అనంతరం మంథనిలో నూతనంగా 50 పడకల ఆసుపత్రి నిర్మించేందుకు ఎంపిక చేసిన స్థలంలో ఉన్న పాత డీఈ ఇరిగేషన్ కార్యాలయము,ఇతర కార్యాలయాలు అనువైన చోటికి తరలించే పనులను కలెక్టర్ పరిశీలించారు.ఆసుపత్రి నిర్మాణానికి భూమి త్వరగా అందించాలని అధికారులకు తెలిపారు.పాత డీఈ ఇరిగేషన్ కార్యాలయాన్ని మరో చోటుకి తరలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్,సంబంధిత అధికారులు,పాల్గొన్నారు..

